

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV


STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 142 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 19, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# కష్టకాలంలో.. క్రైస్తవ సమాజం



దారుణంగా ప్రాణాలను తీస్తూ మతాన్ని నమ్మమంటున్నా బీజేపీ

నమ్మితే ఓకే నమ్మకపోతే ప్రాణాలు తీస్తున్నారు

క్రైస్తవులపై దాడులు ఇంకేంతకాలం

సోషల్ మీడియాలో ఇంతటి బూతు పురాణం ఎప్పుడూ చూసి ఉండం

శ్రమ దినాల్లో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య.. క్రీస్తు కొరకు హతసాక్షిగా మరణం

కడుపులో మందు వాసన లేకుండా తాగి చనిపోయాడని ప్రచారం చేస్తున్న చెత్త వెదవలు

వందల సీసీటీవీ ఫుటేజీలలో నయార పెట్రోల్ బంక్ సీసీ కెమెరా ఎక్కడ

దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత సర్వమతాల ప్రముఖులదే

పాస్టర్ ప్రవీణ్ పగడాల సమాధిపై హతసాక్షి గుర్తు

ప్రధాన మీడియా యజమానులారా ఇకనైనా కండ్లు తెరవండి

ఐజీ విచారణలో ట్రాఫిక్ ఎస్ఐ వాంగ్మూలం ఉందా తొలగించారా.!

అసలు ఈ డూప్లికేట్ ముఖ చిత్రంలోని కిల్లర్లు ఎవరు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

కష్ట కాలంలో క్రైస్తవ సమాజానికి అండగా నిలవాలని దేశవ్యాప్తంగా అన్ని మతాల ప్రముఖులకు డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు. విశ్వాసంతో పనిచేయాలంటే నిజాలు దృవీకరించబడాలి వ్యక్తిగత స్వలాభాల కోసం పనిచేయాలంటే నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించాలి అలాంటి స్వలాభాల కోసం దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కువ శాతం అధికారులు పనిచేస్తున్నారని దేశవ్యాప్తంగా నెలకొల్పబడుతున్న ప్రధాన కేసుల విచారణ వివరాలు ప్రస్ఫుటంగా వెల్లడిస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా క్రైస్తవ మార్గం బలపడుతున్నందున ప్రభుత్వాలు అణిచివేత దారిని ఎంచుకున్నారన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో క్రైస్తవ స్త్రీ ,పురుషులను సంబోధిస్తూ పెట్టబడుతున్న బూతు కామెంట్స్ చరిత్రలో ఎప్పుడు చూడలేదన్నారు. క్రైస్తవ సమాజం అత్యంత విశ్వాసంగా అనుసరిస్తున్న శ్రమ దినాల్లో పాస్టర్ ప్రవీణ్ పగడాలను కిరాతకంగా హతమార్చి తాగి మద్యం సేవించి బుల్లెట్ వాహనం నడపడం వల్ల స్కిడ్ ఐ గాల్లో ఎగిరిపడి చనిపోయాడని ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, అక్రమ ప్రయత్నాలు చేశారో భారతదేశ ప్రజలు గమనించారన్నారు. ప్రభుత్వాల నిజాయితీ అధికారుల విశ్వాస్యత పూర్తిగా సన్నగిల్లి నందునే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తెగతిప్పల పడుతుందన్నారు. ఎక్కడో చంపేసి నయారా పెట్రోల్ బంక్

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## హైదరాబాద్‌లో వర్షబీభత్సం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):

అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరం అతలాకుతలమైంది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సహాయకచర్యల్లో తీవ్ర జాప్యం నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సహాయక చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. కూలిన చెట్లను వెంటనే తొలగించాలని డీఆర్ఎఫ్ సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి భారీ వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రోడ్లపై నీరు నిలిస్తే వెంటనే తొలగించాలని పొన్నం సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. బండ్లగూడలో 8 సెం.మీ వర్షపాతం నమోదైంది. బహదూర్‌పురలో 7.8 సెం.మీ , చార్మినార్‌లో 7.6 సెం.మీ, నాంపల్లిలో 6.9 సెం.మీ, అంబర్‌పేటలో 5 సెం.మీ, ఖైరతాబాద్‌లో 4.4 సెం.మీ, కుత్బుల్లాపూర్‌లో 4.3 సెం.మీ ల వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.



## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్


భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):

భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై




ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి




స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన గ్రీన్ కో ప్రాజెక్ట్

కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి



2

## దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి

కర్నాటక సిఎం సిద్దరమాయ్యకు రాహుల్ లేఖ



2

## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు

సిఎం రేవంత్ సమక్షంలో కుదరిని ఒప్పందం

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కష్ట కాలంలో క్రైస్తవ సమాజం

మొదటి పేజీ తరువాయి

ఎదురుగా 70 కిలోమీటర్ల వేగం స్పీడుతో బుల్లెట్ వాహానాన్ని తాగినడిపి గాల్లో ఎగిరి పడి చనిపోయాడని నమ్మించే కుట్రలను చిత్రీకరించిన పోలీసు అధికారులు సంఘటన స్థలంలో తీయబడిన ఫోటోలను మాత్రమే చూపిస్తున్నారు తప్ప ఎగిరిపడ్డ వీడియోను ఎక్కడ చూపించడం లేదన్నారు బహుశా అదే నిజమైతే దాన్ని కూడా సృష్టించడానికి వెనుకాడబోరన్నది అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పోలీస్ అధికార యంత్రాంగం డీజీపీ కార్యాలయం సాక్షిగా ప్రవీణ్ పగడాల మృతి పట్ల ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లో హత్య.... సాదరణ హత్య....డ్రంక్ అండ్ డ్రైవ్ మరణము.... అని నిర్ధారించుటకు పీపుల్ ఓటింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కష్టకాలంలో క్రైస్తవ పాస్టర్ ను కిరాతకంగా హతమార్చిన చరిత్ర తరతరాలు నిలిచిపోతుందన్నారు. ఎవరేమనుకున్నా ఎవరు నమ్మకపోయినా అది హత్య అన్న సంగతి ప్రభుత్వ అధికారులకు కూటమి నాయకులకు పక్కా తెలుసన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధిని బలపరుచుకో వాలంటే కేసును మరలా తిరిగి విచారించాలని లేదంటే సిబిఐకి అప్పగించి తమ నిజాయితీని బలపరుచుకో వాలని సూచించారు. అధికార ముసుగులో ఏం చేసిన చెల్లుబాటు అవుతుంది అనుకునే స్వార్థాన్ని దేవుడు దెబ్బ కొడితే కోలుకోవడానికి తరాల సమయం కూడా సరిపోదన్నారు. పోస్టుమార్టం నివేదికలో కడుపులో మందు వాసన లేదని స్పష్టంగా నిర్ధారించబడినప్పుడు వ్యక్తిపై తాగుడు మరకలు ఎందుకు రుద్దుతున్నారని సూటిగా అడిగారు. ప్రధాన మీడియా యజమానులారా బలమైన 18 గాయాలు వ్యక్తి శరీరంలో ముందు వెనకాల అన్ని భాగాల తగిలినప్పుడు యాక్సిడెంట్ గా చిత్రీకరిస్తుండడం ఎంతటి సిగ్గుమాలినతనమో జర్నలిజాన్ని చూసి సమాజం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. నిజాన్ని ప్రచారం చేసే ధైర్యం లేకపోయినా పర్వాలేదు కానీ అబద్ధాన్ని నిజమని నమ్మించి మనస్సాక్షిని చంపుకొని బతకకండని హెచ్చరించారు. ఐ జి నిర్వహించిన విచారణలో ట్రాఫిక్ ఎస్ఐ వాంగ్మూలంనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఉన్నట్లు తొలగించారా.! అసలు ఈ డూప్లికేట్ ముఖ చిత్రంలోనే కిల్లర్స్ దాగి ఉన్నారని పోలీసులు గుర్తించకపోవడం బాధాకరమన్నారు. పైగా సోషల్ మీడియాలోని వీడియోలను ఆధారం చేసుకుని కేసు విచారించామని నివేదికలు రాయడం ఎంతటి సిగ్గుమాలినతనం పోలీస్ శాఖ మొత్తానికి తలవంపులు తీసుకొచ్చే పని చేశారన్నారు. దేశవ్యాప్తంగా బలవంతపు మతమార్పిడిని చేస్తున్నది ముమ్మాటికి బిజెపినని స్పష్టం చేశారు. బాబ్రీ మసీదు స్థలంలో లేని ఆనవాళ్లను సృష్టించి బాబ్రీ మసీదు కూల్చివేసి రామ మందిరం కట్టడాన్ని మతమార్పిడి కాకుండా ఏమంటారో మనుధర్మ వాదులు..... సనాతన ధర్మ పెద్దలు తెలుపాలన్నారు. ఐజి చెప్పినట్లు బుల్లెట్ గాల్లోకి ఎగిరి పాస్టర్ పై పడి చనిపోయాడని తెలిపిన వీడియో కోర్టుకు సమర్పించారా మాయం చేశారా ఇకనైనా ప్రజలకు తెలుపండి అని సూటిగా అడిగారు. మతాలను అంతం చేస్తూ ప్రాణాలు తీయమని ఏమనుధర్మంలో ఏ సనాతన ధర్మంలో ఉందో కేంద్ర ప్రభుత్వం తెలుపాలన్నారు. సిగ్గుమాలిన బతుకు కాకపోతే కేంద్ర మంత్రుల పిల్లలు బయట దేశాలలోని క్రైస్తవ యూనివర్సిటీలలో చదువుకోవడానికి మాత్రం ఆంక్షలు ఉండవు గాని దేశంలో క్రైస్తవ్యాన్ని ఎనిచివేసి క్రైస్తవులను క్రూరంగా చంపడానికి మాత్రం చట్టాల ఉల్లంఘన చేస్తుండడం అత్యంత మూర?త్వం అన్నారు. స్వయంగా అమెరికా దేశం ఇంటెలిజెన్స్ చీఫ్ తులసి గబ్బర్డ్ భారతదేశంలో ఎన్నికల నియమా వాళ్ళకి సంబంధించిన ఈవీఎంలను హ్యాక్ చేస్తున్నారని మా దగ్గర ఆధారాలు ఉన్నవని తెలుపుతున్నారంటే భారతదేశ ఎన్నికల చరిత్ర ఎంత దిగజారుడుతనానికి పాల్పడుతుందో దేశ ప్రజలు పసిగట్టాలన్నారు. దేశ ప్రజలారా అన్ని రాష్ట్రాలలో సర్వ మతాలకు ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వాలకు మాత్రమే అండగా నిలువండని కోరినారు. మతాలను రెచ్చగొడుతూ క్రైస్తవ ముస్లిం మత పెద్దలను హత మారుస్తూ మసీదులను చర్చిలను కూల దోస్తు బలవంతంగా ఆస్తులను లాక్కుంటూ చరిత్రహీనతకు దారి తీసే విధంగా దేశ పరిపాలనను కొనసాగిస్తున్న నాయకులను కష్టపడైనా ఓడించాలని పిలుపునిచ్చారు. మతమార్పిడి అనే పదం వాడుకలోనికి తెచ్చింది బిజెపి అంటూ స్పష్టం చేశారు. క్రైస్తవులను అణిచివేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయి తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో సంకరజాతికి పుట్టిన వెధవలే సోషల్ మీడియాను ఆసరాగా చేసుకుని బూతు కామెంట్స్ ను పెడుతూ గంజాయి డ్రగ్స్ స్వీకరించే ఆచారాన్ని బలపరుస్తూ ఉన్నారని అందులో భాగంగానే ప్రవీణ్ పగడాల హత్య విషయంలో నిజాయితీగా నిలబడుతున్న జై భీమ్ టీవీ పత్రికపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. అవసరాలను బట్టి పూటకోలా పోస్టుమార్టం నివేదికను మార్చి.... మార్చి... చివరకు ఏప్రిల్ 11న బయటకు తీసారన్నారు. హత్యకు సంబంధించిన ఆధారాలు అన్ని పోలీస్ ,పోస్టుమార్టం, రెవెన్యూ, నివేదికల ఆధారాల్లోనే దాగున్నాయని వాటన్నిటిని ఉన్నత న్యాయస్థానం, అత్యున్నత న్యాయస్థానం క్రైస్తవ ప్రపంచం ముందుకు తీసుకురాబోతుందని బలమైన విశ్వాసాన్ని ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజం బలమైన విశ్వాసంతో, బలమైన నమ్మకంతో గుడ్ ఫ్రైడే సెలబ్రేషన్స్ నిర్వహించుకుంటూ సిలువపై యేసు క్రీస్తు పలికిన ఏడు మాటలను ధ్యానం చేసుకుంటుండగా దేశవ్యాప్తంగా ఏ ఒక్క క్రైస్తవ సంఘంలో చిన్న సంతోషం కనబడటం లేదన్నారు. దానికి బలమైన కారణం పాస్టర్ ప్రవీణ్ పగడాల కిరాతకంగా హత్య చేయబడడం ఒకటైతే క్రైస్తవులను అణిచివేస్తూ క్రైస్తవ సంఘాలను కూల్చివేయడం మరొకటిగా భావించాల్సి వస్తుందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 25(ఏబిసిడి) లను విస్మరిస్తూ అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వాలు బలవంతంగా క్రైస్తవులపై చేయిస్తున్న దాడులను ప్రతి క్రైస్తవుడు వీడియో ఆధారాలను సేకరించి సాక్షాదారాలను భద్రంగా జాగ్రత్తగా దగ్గర పెట్టుకోవాలని సూచించారు కాలం ప్రభుత్వాలను మార్చినప్పుడు రాజ్యాంగ వ్యతిరేకతకు పాల్పడిన ప్రతి ఒక్కరిని ఇదే పోలీసు అధికారులచే బడిత పూజ పట్టించే విధంగా క్రైస్తవ సమాజం ధైర్యంగా నిలవడం కోసం ఆధారాలను కాపాడుకోవాలన్నారు. ఏ ప్రభుత్వం ఐతే అభద్రతో భావానికి లోనవుతుందో అట్టి ప్రభుత్వం అసమర్థత పాలనను కొనసాగిస్తుందని అందులో ఎలాంటి సందేహబడాల్సిన అవసరం లేదన్నారు. పైకి నిజాయితీపరులమని దేశవ్యాప్తంగా ప్రచారం చేసుకుంటూ లోలోపల నీచమైన కుట్రలను కొనసాగిస్తున్న నాయకులను కాలం తన అంబుల పరిధిలో పెట్టుకుంటుందన్న సంగతిని ప్రతి రాజకీయ నాయకుడు గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగించబడుతున్న సర్వ మతాలకు సమాన ప్రాధాన్యతను భారత దేశవ్యాప్తంగా కొనసాగించి ప్రభుత్వాలు చిత్తశుద్ధిని నిలుపుకోవాలన్నారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా తెలంగాణ సాంస్కృతిక ఆచారాల వైపు చూస్తుందంటే కేవలం దాని గొప్పతనం సర్వ మతాలకు ప్రభుత్వం కల్పిస్తున్న సమాన ప్రాధాన్యతనేనని గుర్తుకు చేశారు. క్రైస్తవులారా ఐక్యం కండి, క్రైస్తవులారా ప్రశ్నించండి, క్రైస్తవులారా పాస్టర్ ప్రవీణ్ పగడాలను చంపించిన ప్రభుత్వానికి లొంగకండి అంటూ సూచించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసును సమాజం గుర్తించే విధంగా ఆలస్యమైనప్పటికిని వెలుగులోనికి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్న అందరూ ఐక్యవేదికగా నిలబడాలని సూచించారు. క్రైస్తవ సమాజానికి ప్రపంచ దేశాలే అండగా నిలుస్తున్నాయన్న సంగతిని మత ఉన్మాద శక్తులు రాజకీయ కుట్ర దారులు ఇకనైనా గమనించి బుద్ధి తెచ్చుకోవాలన్నారు.

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

## కాకాణి ఎక్కడున్నా బయటకు రావాలి

నెల్లూరు : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. గత నెలరోజులుగా పరారీలో ఉన్నారు. ఆయన కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఏపీ ఇలా తదితర ప్రాంతాల్లో పోలీసుల వేట కొనసాగు తూనే ఉంది.. బంధువులు, స్నేహితుల నివాసాలపై కూడా నిఘా పెట్టారు పోలీసులు.. అయితే, కాకాణి ఆచూకీ చెబితే బహుమతి ఇస్తాను అంటూ బంపరాఫర్ ఇచ్చారు మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడున్నాడో తెలియడం లేదు.. నేను ఆఫర్ ఇస్తున్నాను.. వైసీపీ వాళ్లు కానీ ఎవరైనా కావచ్చు ఆయన ఆచూకీ తెలిపితే కాకాణి ఇంటి పక్కన ఉన్న కరోనా హౌస్ ను బహుమతిగా ఇద్దామని ఆలోచిస్తున్నా అని ప్రకటించారు.. అందరూ ముందుకు రండి.. కాకాణి ఆచూకీ తెలపాలని కోరారు.. పోలీసుల చొక్కాలు విప్పుతానని అన్నాడు.. సవాళ్లు విసిరారు.. తొడలు కొట్టారు.. ఇప్పుడు ఎక్కడున్నారు..? పిరికి పందలా దాక్కున్నారు..! అంటూ కాకాణిపై ఘాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యలు చేశారు.. గతంలో నాకు విదేశాలలో ఆస్తులు.. విదేశీ బ్యాంకులలో ఖాతాలున్నట్టు- తప్పుడు పత్రాలు విడుదల చేశారు.. ఆ కేసులో రెండు నెలల పాటు- దాక్కున్నారు.. సుప్రీంకోర్టు ఇచ్చిన కండిషన్ బెయిల్ తో బయటకు వచ్చారు.. ఇక, వైసీపీ ప్రభుత్వం రాగానే దోపిడీకి పాల్పడ్డారు.. నాపై తప్పుడు కేసులు పెట్టారు అని మండిపడ్డారు.. కాకాణి మాట్లాడిన భాష సరికాదు అని హితవు పలికారు.

# మద్యం విక్రయాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు

**అందుకు కర్త,కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి**

**లిక్కర్ స్కామ్ సిట్ విచారణలో విజయసాయిరెడ్డి**

**విజయవాడ,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నాటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు- చేసి.. కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. సిట్ బృందం దాదాపు 3 గంటల పాటు ఆయన్ని విచారించింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మద్యం అమ్మకాల విషయంలో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను. అన్ని ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమాధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మరోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. జగన్ పక్కనున్న కోటరీ నాపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చింది. కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డా. నా నెంబర్-2 స్థానం రెండువేల స్థానానికి పడిపోయింది. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమావేశాల్లో ఏం చర్చించారని, ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగారన్నారు. మొదటి సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని, విజయవాడలో జరిగిన రెండో సమావేశంలో లిక్కర్ పాలసీపై చర్చించామని సిట్ అధికారులకు చెప్పానన్నారు. ముడుపుల గురించి అడిగారు. నాకు తెలియదని చెప్పాను. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో నాకు తెలియదు. ఎవరికైనా సిఫారసు చేశారా? అని అడిగారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పాను. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పా. రుణం మాత్రమే ఇప్పించాను. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పాను. వ్యవసాయం చేసుకుంటానన్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని అంటు-న్నారు. నేను ఎప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. రాజకీయాల్లోకి మళ్లీ రావాలంటే ఇతరుల అనుమతి అవసరం లేదు. ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మళ్లీ రీ ఎంట్రీ- ఇస్తా. వారి న్యూస్ ఛానల్‌లో నాపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మద్యం స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డిని అడగాలని విజయసాయిరెడ్డి అన్నారు.

# జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

**రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు**

**సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిని ఒప్పందం**




**హైదరాబాద్,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటి భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్లును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిలో విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ- డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్‌ఎస్‌ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.

# మణిపూర్ మాజీ సిఎం ఆడియో

**క్లిప్‌పై ఫోరెన్సిక్ నివేదిక సిద్ధం !**

న్యూఢిల్లీ : రాష్ట్రంలో జాతుల మధ్య చెలరేగిన హింసాకాండలో మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పాత్ర వున్నట్లు ఆరోపిస్తూ లీకైన ఆడియో క్లిప్పుల విశ్వసనీయతను నిర్ధారించే ఫోరెన్సిక్ నివేదిక సిద్ధమైందని కేంద్రం గురువారం సుప్రీం కోర్టుకు తెలియజేసింది. త్వరలోనే సీల్డ్ కవర్‌లో దాన్ని అందజేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది చెప్పిన అంశాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ పరిగణనలోకి తీసుకుంది. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ (కెఒహెచ్‌యుఆర్) దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మే 5కు వాయిదా వేసింది. ఫోరెన్సిక్ ల్యాబ్ నుండి అందిన ఈ నివేదికను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందచేసి, వాయిదా కూడా కోరతారని న్యాయవాది తెలిపారు. నాయకత్వ మార్పు కోసం డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర బిజెపిలో గొడవలు చెలరేగిన తరుణంలో ఫిబ్రవరి 9న బీరేన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ అల్లర్లలో సింగ్ పాత్రపై కోర్టు పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు జరగాలని కెఒహెచ్‌యుఆర్ కోరుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో నెమ్మదిగా పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. అందువల్ల ఈ అంశాన్ని ప్రస్తుతానికి వాయిదా వేద్దామని సిజెఐ వ్యాఖ్యానించారు. తర్వాత ఈ కేసును విచారించేది సుప్రీం కోర్టా లేక హైకోర్టు అనేది నిర్ణయిస్తానని సిజెఐ చెప్పారు. ఆయన మాటలతో సొలిసిటర్ జనరల్ ఏకీభవించారు. ఆ ఆడియోలోని గొంతు 93శాతం ముఖ్యమంత్రిదేనని ట్రూత్‌ల్యాబ్ నిర్ధారించిందని కుకీల తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యానించారు.



# సంపాదకీయం

## 'మధ్యాహ్న భోజనం' ఆకలి తీర్చేలా వుండాలి..



రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పేద విద్యార్థులకు ఉచితంగా డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజనం అందించాలనేది ప్రభుత్వ సంకల్పం. తద్వారా హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్ రేటు తగ్గించడం, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడం, సామాజిక సమానత్వం అంశాలను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన ఈ పథకాన్ని ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించడం ద్వారా, పేదరికం వల్ల చదువు మానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జనవరిలో ఏపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.29.39 కోట్లు, వచ్చే ఏడాదికి రూ.85.84 కోట్ల బడ్జెట్‌ని కేటా యించింది. అయితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలు ఆచరణలో ఎంతవరకు నెరవేరుతున్నాయో తెలుసు కోవడానికి పీపుల్స్ పల్స్ రీసర్చ్ సంస్థ చేసిన అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని 48 కాలేజీల్లో 1200 శాంపిల్స్‌తో సర్వే నిర్వహించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 7 వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది, తల్లిదండ్రులతో తగిన నిష్పత్తిలో చర్చించి సమగ్ర నివేదిక తయారు చేసింది. సర్వే ప్రకారం మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన తర్వాత హాజరు 15 శాతం పెరిగినట్లు తేలింది. "మా అమ్మాయి ఇంట్లో తినకపోయినా కాలేజీలో తింటుందని నమ్మకం" అని శ్రీకాకుళంలో ఓ తల్లి చెప్పింది. కానీ, ఆమె నమ్మకానికి తగ్గట్టుగా కాలేజీలో భోజనం ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ పథకానికి మొదటి పెద్ద సమస్య నిధుల కొరత! ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఒక్కో విద్యార్థి భోజనానికి కేటాయించిన రూ.14.50 ధర దేనికీ సరిపోదు. మార్కెట్లో ప్రస్తుత ధరలు చూస్తే, కూరగాయలు కిలో రూ.40-50, నూనె లీటర్ రూ.130, గ్యాస్ సిలిండర్ రూ.1000 వరకు ఉన్నాయి. ఈ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే, ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యమేనా? అందుకే, కూరలు నీళ్లలా, అన్నం మెత్తగా ఉంటోంది. ఈ నేపథ్యంలో 61.2 శాతం మంది విద్యార్థులు ఇక్కడ తింటున్నామని, 32.5 శాతం మంది అప్పుడప్పుడు తింటామని, 1.3 శాతం మంది అసలు తినడం లేదని చెప్పారు.

"అన్నం చూస్తే ఆకలి పోతోంది, గుడ్డు తప్ప ఏదీ తినలేను" అని కడపలో రమేష్ అనే విద్యార్థి అన్నాడు. అంటే పరిస్థితి ఎలా ఉందో అంచనాకు రావొచ్చు. "ఈ డబ్బుతో కూరలు కొనడమే కష్టం, రుచిగా వండడం ఎలా?" అని వంట సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. పైగా వంట సిబ్బందికి నెలకు కేవలం రూ.3000 జీతం, అది కూడా ఆరు నెలల బకాయిలు చెల్లించలేదు. గ్యాస్ సిలండర్‌కి కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని, అప్పులు తెచ్చి వండుతున్నామని చెప్తున్నారు. కాబట్టి, పిండి కొద్దీ రొట్టె అన్న సామెతలాగా పథకానికి తగిన నిధులు కేటాయించకుండా ఆశించిన లక్ష్యాలు చేరుకోవడం సాధ్యం కాదనేది స్పష్టం. రెండో సమస్య జీవో 40లో స్పష్టత లేకపోవడం. సమీప పాఠశాలల్లో వండి కాలేజీలకు తెస్తున్న ఆహారానికి రవాణా ఖర్చులు, పోషకాహార పరిమాణం, తనిఖీ విధానాల గురించి ఈ జీవోలో స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. దీంతో పాటు అక్షయ పాత్ర, ఇతర స్వచ్ఛంద సంస్థలు సెంట్రలైజ్డ్ కిచెన్ల నుంచి సరఫరా చేసే ఆహారం కాలేజీకి చేరేసరికి చల్లారిపోతోంది. ప్రతి రోజూ గుడ్డు, ఒకేరకమైన రుచి కలిగిన కూరలు వస్తుండటంతో 66.5 శాతం మంది విద్యార్థులు మెనూలో మార్పులు చేయాలని కోరుకుంటున్నారు. ఒకేరకమైన కూరలు చూస్తే విసుగు వస్తోందని, పండ్లు, రాగి జావ ఇస్తే బాగుంటుందని విద్యార్థులు కోరుతున్నారు. మెనూను కూడా సరిగ్గా పాటించడం లేదని విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఏకాభిప్రాయంగా చెప్పారు. ఈ గందరగోళం వల్ల విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతోంది. 31.4 శాతం కాలేజీల్లో తాగునీరు సరిగా లేదు. 32 శాతం కాలేజీల్లో కూర్చొని తినడానికి సరైన స్థలం లేదు. చాలా చోట్ల నేలపైనే కూర్చుని తినాల్సి వస్తోంది. శుభ్రత, తాగునీరు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

ఈ పథకంలో మరో ప్రధాన సమస్య పర్యవేక్షణ లోపం. 79.8 శాతం మంది విద్యార్థులు తమ కాలేజీల్లో ఎలాంటి తనిఖీలు జరగడం లేదని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పథకం ప్రారంభించిన రోజు హడావిడి చేశారు తప్ప ఆ తర్వాత పట్టించుకోలేదని చెప్పారు. భోజనం విషయంలో తమ సమస్యలను చెప్పుకోవడానికి విద్యార్థులకు కనీసం ఫిర్యాదు చేసే వ్యవస్థ కూడా లేదు. ఈ పథకం విజయవంతం కావాలంటే ప్రభుత్వం మరింత చిత్తశుద్ధి చూపాలి. ఒక్కో విద్యార్థికి కనీసం రూ.30 కేటాయించి, సన్న బియ్యం, స్థానిక రుచులతో నాణ్యమైన భోజనం అందించాలి. మహిళా సంఘాల ద్వారా కాలేజీల్లోనే వంట వండించడం వల్ల ఆహారం వేడిగా, తాజాగా ఉంటుంది. తమిళనాడులో ఈ విధానం విజయవంతమైంది. ఆకస్మిక తనిఖీలు, టోల్‌ఫ్రీ నంబర్‌తో ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ, సోషల్ ఆడిట్లతో పర్యవేక్షణ బలోపేతం చేయాలి. రాష్ట్ర స్థాయి సలహా కమిటీ, కాలేజీ స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేయాలి. డైనింగ్ హాళ్లు, తాగునీరు సౌకర్యాల కోసం స్థానిక దాతలను, సంస్థలను ప్రోత్సహించాలి. కేరళలో స్థానిక సంస్థలు ఇలా సహకరిస్తున్నాయి. వంట సిబ్బందికి నెలకు రూ.10,000 జీతం, శిక్షణ, యూనిఫామ్, సకాలంలో బకాయిలు చెల్లించాలి. వారానికోసారి పోషకాహారం గురించి అవగాహన కల్పించాలి. మెనూలో పండ్లు, రాగి జావ, పప్పు రకాలు, పండ్లు జోడిరచి పోషక విలువలు పెంచాలి. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వారికి చదువుపై ఆసక్తిని పెంచుతుంది. ఈ పథకం డొక్కా సీతమ్మ పేరుప్రతిష్టలను పెంచేలా, పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలవాలి. పథకంలోని లోపాలను సరిదిద్దితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతుంది.



# నిధుల కొరతతో నీరసిస్తున్న వర్శిటీలు

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలో నలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం దేశంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు, వారి భావజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం ఘర్షణలతో అట్టుడుకుపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. దేశంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు పూర్వవైభవాన్ని, ప్రతిష్ఠను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) 2024 ర్యాంకింగ్‌లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి.

తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికీ ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా, ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొరా నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్శిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్శిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల కలిపి 2024 2025 బడ్జెట్‌లో కనీసం రూ. 1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేవని విమర్శలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోనులేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతున్నది. ఈ విధంగా అరకొరా నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి.

ఉదాహరణకు వందేళ్ళ చరిత్ర కలిగి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అనువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.

# విద్యార్థులకు వేసవి సెలవులు ఓ సదవకాశం

వేసవికాలం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఒక విశిష్టమైన సమయం. వేసవిలో పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులకు స్వేచ్ఛ లభిస్తుంది. అదే సమయంలో తల్లిదండ్రులకు తమ పిల్లలతో సమయం గడపడానికి, వారి భవిష్యత్తును ఆలోచించడానికి అవకాశం ఏర్పడుతుంది. వేసవి సెలవులు విద్యార్థులకు విశ్రాంతిని, వినోదాన్ని, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి అవకాశాన్ని అందిస్తాయి. అయితే, తల్లిదండ్రులకు ఈ సమయం తమ పిల్లల అభివృద్ధిలో కీలకమైన బాధ్యతను గుర్తు చేస్తుంది. అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాలను ఈ సెలవుల కోసం పెట్టుకోవాలి. నేను ఈ సెలవుల్లో ఏమి నేర్చుకోవాలి? నేను కొత్తగా ఏమి అభివృద్ధి చేసుకోవాలి? అనే ప్రశ్నలకు సమాధానాల శోధనలో ఉండాలి. సెలవులు ముగిసే సరికి ఒక మంచి మార్పు రావాలి. అది జ్ఞానంలో కావొచ్చు, నైపుణ్యంలో కావొచ్చు లేదా వ్యక్తిత్వ వికాశంలో కావొచ్చు. వేసవి సెలవులు విద్యార్థులకు ఒక బహుమతి. సంవత్సరం పొడవునా అధ్యయన ఒత్తిడి, హోం వర్క్, పరీక్షలతో బిజీగా గడిపే విద్యార్థులకు ఈ సెలవులు విశ్రాంతిని అందిస్తాయి. ఈ సమయంలో వారు తమ ఆసక్తులను అన్వేషించవచ్చు. కొత్త హాబీలను అభివృద్ధి చేసుకోవచ్చు, స్నేహితులతో సమయం గడపవచ్చు. ఉదాహరణకు, కొందరు విద్యార్థులు ఈ సమయంలో సంగీతం, నృత్యం, చిత్రకళ వంటి కళలను నేర్చుకుంటారు, మరికొందరు క్రీడలలో పాల్గొంటారు. జట్టుగా కలిసి ప్రాజెక్టు చేయడం, సైంటిఫిక్ ఎగ్జిబిషన్లు సిద్ధం చేసుకోవడం, ఆన్‌లైన్ కోర్సుల ద్వారా కొత్త పరిజ్ఞానం పొందడం, ఈ డిజిటల్ యుగంలో కోడింగ్, గ్రాఫిక్ డిజైన్ కంటెంట్ రైటింగ్‌లపై పట్టు సాధించవచ్చు.

ఈ కార్యకలాపాలు వారి సృజనాత్మకతను, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయి. అదే సమయంలో వేసవికాలం విద్యార్థులకు విద్యాపరమైన లక్ష్యాలను సమీక్షించడానికి, బలహీనమైన అంశాలను మెరుగుపరచుకోవడానికి కూడా అవకాశం కల్పిస్తుంది. ఉదాహరణకు, గణితంలో బలహీనంగా ఉన్న విద్యార్థి వేసవికాలంలో ట్యూషన్‌లో చేరి తన నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు. అదే విధంగా సైన్స్‌లో బొమ్మ లు గీయడం నేర్చుకోవడం, ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యానాలు పెంచుకోవడం. ఫ్రెంచ్, జెర్మనీ లాంగ్వేజ్‌లను నేర్చుకోవడం మంచిది. వేసవి సెలవులు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు. విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే తల్లిదండ్రుల పాత్రచాలా కీలకం. తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన మార్గదర్శనం అందించాలి. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృథా చేయకుండా, ఉత్పాదక కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. ఉదాహరణకు, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి ఒక రోజువారీ షెడ్యూల్‌ను రూపొందించవచ్చు. ఇందులో అధ్యయనం, ఆటలు, విశ్రాంతి సమతుల్యంగా ఉండేలా చూడవచ్చు. అదనంగా, తల్లిదండ్రులు పిల్లలతో కలిసి సమయం గడపడం ద్వారా వారి మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఒక చిన్న పర్యటనకు వెళ్లడం, గ్రామీణ ప్రాంతాలను సందర్శించడం వంటివి పిల్లలకు కొత్త అనుభవాలను అందిస్తాయి. తల్లిదండ్రులు వేసవి కాలంలో పిల్లలకు కొత్త నైపుణ్యాలను నేర్పించడంలో కూడా పాలుపంచుకోవచ్చు. ఉదాహరణకు, ఒక తండ్రి తన పిల్లలకు సైకిల్ నడపడం లేదా చెక్క పనిని నేర్పవచ్చు, పొలాలు, ప్రకృతి అంశాలు. అదే విధంగా తల్లి వంట, కుట్టు వంటి జీవన నైపుణ్యాలను నేర్పవచ్చు.

ఇటువంటి కార్యకలాపాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని, స్వావలంబనను పెంపొందిస్తాయి. అదనంగా తల్లిదండ్రులు పిల్లలను సామాజిక కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించవచ్చు. ఉదాహరణకు, స్థానిక సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా పిల్లలు సామాజిక బాధ్యతను నేర్చుకుంటారు.వేసవి కాలంలో ఒక సమస్య ఏమిటంటే, కొందరు విద్యార్థులు సెలవుల సమయాన్ని ఎక్కువగా మొబైల్ ఫోన్‌లు, వీడియో గేమ్‌లతో గడపడం. ఇది వారి ఆరోగ్యంపై, మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి తల్లిదండ్రులు స్క్రీన్ టైమ్‌ను పరిమితం చేయాలి, పిల్లలను బహిరంగ కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. అదనంగా, పిల్లలకు పుస్తకాలు చదవడం, రాత పనులు అలవాటు చేయడం ద్వారా వారి జ్ఞానాన్ని, ఊహాశక్తిని పెంపొందించవచ్చు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి చదవడం ద్వారా ఈ అలవాటును మరింత ఆసక్తికరంగా మార్చవచ్చు. మరోవైపు, వేసవికాలం తల్లిదండ్రులకు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడానికి అనువైన సమయం. ఈ సమయంలో వారు పిల్లలతో వారి కెరీర్ లక్ష్యాల గురించి చర్చించవచ్చు.వారి ఆసక్తులను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, ఒక విద్యార్థి వైద్యరంగంలో ఆసక్తి చూపితే, తల్లిదండ్రులు అతన్ని స్థానిక ఆసుపత్రిలో స్వచ్ఛంద సేవకుడిగా చేర్చవచ్చు. తద్వారా అతను ఆ రంగం గురించి ఆచరణాత్మక జ్ఞానం పొందవచ్చు. పిల్లలను ఒంటరిగా ఈతలకు పంపకూడదు, బైక్ రైడింగ్ చేయించకూడదు, అనవసరమైన విషయాలకు స్నేహితులతో తిరగనీయకూడదు. ఈ విషయాలపట్ల తల్లిదండ్రులు మరింత జాగ్రత్త వహించాలి. పిల్లలకు సరైన మార్గదర్శనం అందించడం ద్వారా పిల్లలకు వారి శారీరక, మానసిక, విద్యాపరమైన అభివృద్ధితో పాటు మరుపురాని అనుభవాలను వారు మూటగట్టుకుంటారు.



# విమానం హైజాక్‌కు ప్రయాణీకుడి ప్రయత్నం

విమానం గగనతలంలో ఉండగా ఓ దుండుగుడు హైజాక్‌కు ప్రయయత్నించిన ఘటన సెంట్రల్ అమెరికాలోని బెలీజ్‌లో జరిగింది. ట్రాఫిక్ ఎయిర్‌కు చెందిన ఓ చిన్న విమానం (అమెరికా కాలమానం ప్రకారం) గురువారం కొరొజాల్ నుంచి శాన్ పెడ్రోకు బయలుదేరింది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికి అందులో ప్రయాణిస్తున్న ఓ దుండగుడు కత్తితో బెదిరిస్తూ విమానాన్ని హైజాక్ చేయడానికి ప్రయత్నించాడు. విమానాన్ని దేశం బయటకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశాడు. కొంతమంది ప్రయాణికులను గాయపరిచాడు. ఆ సమయంలో విమానంలో 14 మంది ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారు. దుండగుడి చర్యతో వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ క్రమంలో విమానంలో ఉన్న మరో ప్రయాణికుడు దుండగుడిని ఆపడానికి తన వద్ద ఉన్న లైసెన్స్‌డ్ తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో దుండగుడు మఅతి చెందినట్లు బెలీజ్ అధికారులు వెల్లడించారు. హైజాక్‌కు యత్నించిన దుండగుడిని అమెరికాకు చెందిన అకిన్యేలా సావా టేలర్‌గా గుర్తించారు. అతడు కత్తిని విమానంలోకి ఎలా తీసుకొచ్చాడన్న దానిపై దర్యాప్తు చేపట్టినట్లు బెలీజ్ పోలీసులు వెల్లడించారు. టేలర్‌పై కాల్పులు జరిపిన ప్రయాణికుడిని హీరోగా అభివర్ణించారు. దుండగుడి చర్యతో విమానం రెండు గంటలపాటు గాల్లో గుండ్రంగా చక్కర్లు కొట్టింది. అనంతరం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ప్రయాణీకులంతా ఊపిరిపీల్చుకున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**రైతులకు హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానం పై అధికారులు అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

నెక్కొండ మండలం, గోట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణిలు పాల్గొని ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు. ప్రజల సంక్షేమం, రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా , 17% మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రులతో పాటు పాల్గొన్న ఎమ్మెల్యేలు

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో భూ భారతి చట్టం క్రింద ములుగు జిల్లా వెంకటాపురం మండలం పైలట్ ప్రాజెక్టు ఎంపిక కాగా శుక్రవారం రోజున వెంకటాపురం మండల పరిధిలోని రైతులకు భూ భారతి చట్టం పై నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో గౌరవ రెవిన్యూ గృహ నిర్మాణాల, ఐ అండ్ పిఆర్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అటవి పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రివర్యులు కొండా సురేఖ స్థానిక శాసనసభ్యురాలు రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మహబూబబాద్ ఎంపీ బలరాం నాయక్, సహచర ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. తొలుత ములుగు గట్టమ్మ తల్లి దగ్గర నుంచి వెంకటాపురం గ్రామం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ లో మంత్రులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ములుగు జిల్లా ప్రజలతో, వెంకటాపూర్ ప్రజలతో నాకు పోలీస్ ఉద్యోగ రీత్యా చాలా అభినవాసంబంధం ఉందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్ తో గత 10సం.లో రైతులకు ఇబ్బందలకు గురి చేయగా పిసిసి అధ్యక్ష హోదాలో గౌరవ సీఎం రేవంత్ రెడ్డి మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ధరణినీ బంగాళాఖాతంలో కలుపుతా అన్న మాట ప్రకారం నేడు రైతుల భూ భారతి చట్టం తీసుకొని వచ్చి గతంలో ధరణి పోర్టల్ లో లాగా కాకుండా రైతులకు మేలు జరిగే ప్రయోజనాలను పొందుపరచి రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ప్రజలు, రైతుల అభిప్రాయాలను స్వీకరించడం జరిగిందన్నారు. అందరి అభిప్రాయాల మేరకు భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా ప్రజలతో, ప్రజలందరి మధ్యలో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండాలని తమకు సూచించారని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలోనూ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలకు సన్న బియ్యంను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూ భారతి చట్టం జూన్ రెండవ తేదీ నుండి ఆన్లైన్ అవుతుందన్నారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ భూములు కాపాడుకునే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణ, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన ఇక్కట్లు తప్పవు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన అలాగే, వీరిని ప్రోత్సాహస్తూ వాహనాలు అందజేసిన చట్టపరమైన ఇక్కట్లు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతొంది. ముఖ్యంగా తెలిసి తెలియని వయస్సులోని మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్య ఘణనీయంగా పెరిగే అవకాశం వున్నందును ఇలాంటి ప్రమాదాల నివాణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠిన చర్యలు తీసుకొవడంతో జరుగుతోంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కితే కేసు నమోదు చేసి వాహనం స్వాధీనం చేసుకొవడంతో పాటు వాహనం నడిపినందుకు గాను సదరు మైనర్‌ను కోర్టులో హరజర్‌పర్చి న్యాయమూర్తి అదేశాల మేరకు పరిశీలన గృహంకు (అబ్జర్‌వేషన్ హెూం) పంపబడుతుంది. అలాగే వాహన యజమానిగాని లేదా మైనర్ తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనం అందజేయడం కూడా నేరమని వాహనదారులు గమనించాలని, ఒక వేళ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు వాహన యజమానికి కూడా జరిమానా విధించడంబడటంతో పాటు వాహనం స్వాధీనం చేసుకోబడుతుందని. ముఖ్యంగా మైనర్లు వాహనం నడుపుతూ ఏద్కైన ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే, మోటార్ వాహన చట్టం అనుసరించి వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా 25వేల రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని. పట్టుబడిన మైనర్లకు 25 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ అర్హత కోల్పోతాడని, పట్టుబడిన వాహనం రిజిస్ట్రేషన్ ఒక సంవత్సర కాలం రద్దు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమినరేట్ పరిధిలో గత జనవరి మాసం నుండి ఇప్పటి వరకు 63 మంది మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన సంఘటనల్లో మొత్తం 35278 కేసులు నమోదు చేసి 12552 వాహనాలు స్వాధీనం చేసుకొవడం చేసుకోవడంతో పాటు వాహనం అందజేసిన వాహన యజమానులకు 16లక్షల47 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఇకన్కైన తల్లిదండ్రులు, వాహన యజమానులు మైనర్లకు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలను అందజేసే చిక్కుల్లో పడవద్దని పోలీస్ కమిషనర్ సూచించారు.




# కేసిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమ నాయకులు బండి రజిని

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత మాన్యశ్రీ గౌరవ కేసిఆర్ ని శుక్రవారం రోజున ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్. 2001లో పార్టీ ఆవిర్భావం తరువాత హసన్ పర్తి మండలం భైరాన్పల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా కేసిఆర్ సారథ్యంలో గులాబీ జెండాతో మొదలైన తన ప్రయాణం నేడు పార్టీ రజతోత్సవ వేళ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షునిగా కేసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్న నేపథ్యాన్ని కేసిఆర్ కి వివరించడం జరిగింది. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని కేసిఆర్ హామీ ఇచ్చారు..



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని హాస్పటల్‌కు చేర్చిన దేవరుప్పుల పోలీసులు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించి దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. గత అర్ధరాత్రి బైకుపై వెళ్తూ జారి కిందపడి తీవ్రంగా గాయపడి రోడ్డు పక్కన పొదల్లో పడి ఉన్న యువకుడిని, అదే సమయంలో అ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ తన సిబ్బందితో కలిసి హాస్పటల్‌కు తరలించారు. కాగా, గాయపడిన వ్యక్తిని అనిల్‌గా గుర్తించారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఐటిడీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ భానోత్ శరత్ నాయక్




**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచి శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఐటిడీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ భానోత్ శరత్ నాయక్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శరత్ నాయక్ కి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో శ్రీ శరత్ నాయక్ కి ఆలయ అర్చకులు మహదాశివచనం నిర్వహించి నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## గుండెపోటుతో సింగరేణి అధికారి ఐఈడీ డీజీఎం చిరంజీవులు మృతి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



శ్రీరాంపూర్ ఏరియా జీఎమ్ కార్యాలయంలో ఐఈడీ డీజీఎంగా పనిచేస్తున్న చిరంజీవులు (57) గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం రోజున జీఎం కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం సీసీసీలోని ఆఫీసర్ క్లబ్లో షటిల్ గేమ్ ఆడడానికి వెళ్లాడు. ఆట ముగిసిన తర్వాత రాత్రి ఇంటికి వచ్చి స్నానం చేసిన తర్వాత భోజనం చేశాడు. అనంతరం ఆయన గుండెపోటుకు గురై శరీరం మొత్తం చమటలు పట్టి కుప్పకూలిపోయాడు. తన భార్య ఆందోళనతో పక్కన వారికి సమాచారం అందించడంతో ఆయనను రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మంగళవారం ఉదయం ఆయన మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. జీఎం శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియాతో పాటు సింగరేణిలోని వివిధ ఏరియాలకు చెందిన అధికారులు దవాఖాన వద్దకు చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని, సంతాపం ప్రకటించారు. సింగరేణి అధికారులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మంచి అధికారిని కోల్పోవడం బాధాకరమని శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. చిరంజీవులుకు భార్య జ్యోతి, ఇద్దరు కొడుకులు వినీత్, రోహిత్ ఉన్నారు. వీరి వెంట సింగరేణి లైజనింగ్ అధికారి కాందారి కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అధ్యక్షులు విద్యాసాగర్ కాందారి, రాంచందర్, శ్రీధర్, అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**




జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజు యువ వికాస్ పథకం పై మండల్ లేవల్ కమిటీ ద్వారా పారదర్శకంగా యూనిట్స్ ఎంపిక జరగాలని ప్రభుత్వ నిబంధనల మేరకు రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి నియుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఇడిఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్యలు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ అత్యాచార ఘటనలో బిగ్ ట్విస్ట్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో (సంచలనం సృష్టించిన ఎంఎంటీఎస్ రైలులో అత్యాచార ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. మార్చి 22న ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారం జరిగిదంటూ ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే యువతి పోలీసులు తప్పుదోవ పట్టించినట్లు బయటపడింది. అసలు ఆమెపై అత్యాచారమే జరగలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో ఈకేసును పోలీసులు మూసివేశారు. అయితే అసలు ఏం జరిగిందో తెలిసి పోలీసులు కూడా షాక్ అయ్యారు. ఇంతకీ పోలీసులను యువతి ఎలా తప్పుదోవ పట్టించింది.. అసలేం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం. ఇప్పటి యువతకు రీల్స్ పిచ్చి అధికం. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు రీల్స్ కోసం తెగ ఆరాటపడుతుంటారు. ఒక్కో సారి రీల్స్ చేస్తూ ప్రాణాలను కూడా రిస్క్‌లో పెట్టేస్తారు. ఆ కోవకు చెందిందే ఈ యువతి కూడా. సదరు యువతి ఎంఎంటీఎస్ రైల్లో రీల్స్ చేసేందుకు ప్రయత్నించింది. అయితే రీల్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి కిందపడింది యువతి. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఇంట్లో తెలిస్తే మందలిస్తారనమే భయంతో తాను చేసిన పనిని కప్పిపుచ్చుకునేందుకు సరికొత్త నాటకానికి తెరతీసింది ఆమె. తనపై అత్యాచారం జరిగిందంటూ కట్టుకథను అల్లేసింది. అదే విషయాన్ని పోలీసులను చెప్పి.. వారిని కూడా బురిడీకొట్టించే ప్రయత్నం చేసింది. పోలీసులకు అనుమానం రాకుండా సక్సెస్‌ఫుల్‌గా తప్పుదోవ పట్టించింది కూడా. అయితే ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచార ఘటనను మాత్రం పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఎలాగైనా నిందితుడిని పట్టుకోవాలని ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టారు. నిందితుడి కోసం తీవ్రంగా శ్రమించారు కూడా . ఈ క్రమంలో అసలు విషయం బయటపడింది. దాదాపు 250 సీసీ కెమెరాలను జల్లెడపట్టారు పోలీసులు. 100 మందికిపైగా అనుమానితులను ప్రశ్నించారు. కానీ ఎక్కడా కూడా ఎలాంటి ఆధారం దొరకకపోవడంతో తీవ్ర గందరగోళంలో ఉండిపోయారు. చివరకు అనుమానం వచ్చిన పోలీసులు యువతిని తమదైన స్టైల్లో ప్రశ్నించగా.. అసలు నిజం బయటకు వచ్చింది. అసలు తనపై అత్యాచారం జరగలేదని.. రీల్స్ చేస్తూ ట్రైన్‌లో నుంచి కింద పడినట్లు పోలీసుల ఎదుట నిజం ఒప్పుకుంది యువతి. దీంతో పోలీసులు యువతిని తీవ్రంగా మందలించినట్లు తెలిస్తోంది. ఇలాంటి ప్రయత్నాలు మరోసారి చేయొద్దని హెచ్చరించినట్లు సమాచారం. అయితే జరగని అత్యాచారాన్ని జరిగిందంటూ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించిన యువతిపై.. ఇదేం పని అంటూ ప్రతిఒక్కరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. అనంతపురం జిల్లాలోకు చెందిన ఓ యువతి స్విగ్గీలో పనిచేస్తూ మేడ్చల్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. మార్చి 22న సెల్‌ఫోర్ రిపేర్ కోసం సికింద్రాబాద్‌కు వచ్చిన యువతి తిరిగి రాత్రి సమయంలో తెల్లాపూర్ నుంచి మేడ్చల్ వైపు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో ఎక్కింది. ఇక్కడ కట్ చేస్తే.. అల్వాల్ స్టేషన్ సమీపంలో గాయాలతో ఉన్న యువతిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు అక్కడకు చేరుకుని యువతిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఏం జరిగిందని పోలీసులు ప్రశ్నించగా.. ఎంఎంటీఎస్ రైలులలో ఒంటరిగా ఉన్న తనపై ఓ వ్యక్తి బలాత్కారం చేయబోయాడని.. దీంతో భయంతో కదులుతున్న రైలులో నుంచి బయటకు దూకినట్లు చెప్పుకొచ్చింది. యువతి స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించారు కూడా. ఎన్నో సీసీ టీవీ ఫుటేజ్‌లు కూడా పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో చివరకు యువతిని ప్రశ్నించగా.. తనపై అత్యాచారం జరగలేదని, రీల్స్ చేస్తూ కిందపడ్డాను అంటూ అసలు విషయాన్ని బయటపెట్టింది యువతి..

# అర్హులైన కేయు కాంట్రాక్ట్ పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

**పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో అన్ని అర్హతలు ఉండి దశాబ్దకాలంపైగా బోధన కొనసాగిస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) కెయు. అధ్యక్షులు బి.బాలక్రిష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంపాటి పృధ్వి, బి.నరసింహారావు లు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీలో బోధిస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు భరోసాతో కూడిన భద్రత కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీ.వో.నెంబర్ 21 తీసుకువచ్చి యూనివర్సిటీల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకుల వ్యవస్థనే లేకుండా చేస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లయినా కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపకుండా వారితో ఎట్టి చాకిరి చేయించుకున్నాడని, అదే తరహాలో నేడు రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులుగా కొనసాగుతున్న వారిని, వారి కుటుంబాలను శాశ్వతంగా అంధకారంలోకి నెట్టి వేసే కుట్రలకు పాల్పడుతున్నాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అద్యపకులకు తగిన న్యాయం చేయాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులన్నింటిని రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయాలని, తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకుల పై రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న నిర్లక్ష్య పూరిత నిరంకుశ వైఖరిని వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, సహాయ కార్యదర్శులు యాదగిరి, సాధన, నాయకులు లోకేష్, శ్రీజ, వంశి తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వచ్ఛాంధ్ర దివస్: నారాయణ

**అమరావతి,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

ఇ- చెక్ థీమ్ తో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ నిర్వహణ జరుగుతుందని ఎపి మంత్రి నారాయణ తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్లతో నారాయణ టెలికాన్ఫరెన్స్ జరిపారు. 4 నెలలుగా స్వచ్ఛాంధ్ర దివస్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ నిర్వహణ జరుగుతుందని తెలిపారు. దుకాణాలు, ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించాలని చెప్పారు. మున్సిపాలిటీల్లోని ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఈ-కలెక్షన్ సెంటర్లుగా మార్చి..మెప్మా మహిళలకు అప్పగించాలని నారాయణ పేర్కొన్నారు.

# ఎలన్ మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టె-స్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు- మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీ-లో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించానని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు.

# భగవద్గీతకు యునెస్కో గుర్తింపు

**ఇది సంతోషకరమైన వార్త అంటూ పవన్ పోస్ట్**

**అమరావతి,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్ లో భగవద్గీత, భరతముని నాట్య శాస్త్రాలకు చోటు దక్కడంపై డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు చేశారు. మన సంస్కృతి మన దేశానికి ఆత్మ లాంటిదన్నారు. ఈ సంస్కృతి ఎన్నడూ గుర్తింపు కోరుకోలేదని.. మానవాళికి మంచిని అందించడమే దాని ఉద్దేశం అన్నారు. ఇప్పుడు యునెస్కో మన సంస్కృతిని గుర్తించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశం సనాతన ధర్మానికి శాశ్వత చిహ్నంగా, ఆధ్యాత్మిక సత్యానికి అమర మార్గదర్శిగా ఉందని చెప్పుకొచ్చారు. భగవద్గీత ప్రపంచానికే మార్గదర్శి.. వేల ఏళ్ల నాటి నాట్య కళకు భారత దేశం ప్రతీక. నాగరికతను నేర్పించిందే మన భగవద్గీత. మన నమ్మకాలను, వ్యవస్థలను పెంచడానికి ఈ గుర్తింపు చాలా అవసరం. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా మన ధర్మం గురించి చేస్తున్న కృషి వల్లే ఇది సాధ్యం అయింది. మన దేశ కల్చర్ శాఖ కూడా దీని వెనకాల ఉంది. ఇది మనందరికీ గొప్ప విషయం' అంటూ తెలిపారు పవన్ కల్యాణ్. ఆయన చేసిన టీ-÷-వట్ కొద్ది క్షణాల్లోనే వైరల్ అయిపోయింది.

# కూటమిలో స్వల్ప విభేదాలు సహజమే మంత్రి టిజి భరత్ వెల్లడి

**అనంతపురం,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో చిన్న చిన్న విభేదాలు ఉన్నట్టు.. కొన్నిసార్లు బహిర్గతం అవుతూనే ఉంది.. రాష్ట్రస్థాయిలో ఉన్న విభేధాలు తెరపైకి రాకపోయినా.. కొన్ని జిల్లాలు, ప్రాంతాల్లో పలు సందర్భాల్లో గొడవలకు దారి తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి.. అయితే, కూటమిలో విభేదాలపై మంత్రి టీజీ భరత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .. ఇంఛార్జ్ మంత్రిగా అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్డీఏ పార్టీల మధ్య చిన్న, చిన్న విబేధాలు సహజం అన్నారు.. ఇవన్నీ ఒక కుటుంబంలో సభ్యుల మధ్య జరుగుతున్నవే.. అవన్నీ చర్చించుకుని అందరం ఐక్యంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కొన్ని సమస్యల్ని కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. అయితే, వైసీపీ నుంచి వచ్చే వారిని పార్టీల్లో చేర్చుకునే వాటిపై వివాదం ఉందన్నారు. కానీ, మా ఎన్డీఏ పార్టీలు అన్నీ కలిసి చర్చించుకున్న తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు.. ఇక, జూన్ లోగా నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తవుతుంది.. నామినేటెడ్ పోస్టుల విషయంలో చిన్న, చిన్న అసంతృప్తులు సహజమే అన్నారు.. అవన్నీ పార్టీలో చర్చించుకుని పరిష్కరించుకుంటామని వెల్లడించారు. మరోవైపు.. టీటీడీ ఎస్వీ గోశాల వ్యవహారంపై స్పందించిన మంత్రి.. పనిలేని వారే గోశాల గురించి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. తిరుమల గోశాలలో ఎలాంటి నిర్లక్ష్యం లేదు.. సహజంగా ఎక్కడైనా గోశాలలో ఆవుల సహజ మరణాలుంటాయి అని పేర్కొన్నారు.

# రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు శు క్రవారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ డిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

# జస్టిస్ సుజోయ్ పాల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డా సత్య శారదా



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హన్మకొండ డిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా వారిని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి స్వాగతం పలకిన వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారదా.

# ఎసిబికి చిక్కిన నస్పూర్ ఎస్ఐ

**మంచిర్యాల,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నెల్కి సుగుణాకర్ శుక్రవారం ఎసిబికి దొరికిపోయారు. ఎస్ఐపై ఆర్‌టివో కేసు నమోదు చేసినట్లు ఎసిబి, ఎసిపి విజయ్‌కుమార్ తెలిపారు. ఎసిపి విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... జనవరి 25వ తేదిన జరిగిన ఒక కేసు విషయంలో ప్రభంజన్ అనే వ్యక్తి నుండి 2 లక్షలు రుపాయలను ఎస్ఐ సుగుణాకర్ తీసుకొని సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నేరంలో పాల్గొన్న వారిని అరెస్టు చేసి 2 లక్షల రుపాయలు స్వాధీనం చేసుకొని వారిని జ్యుడిషియల్ కస్టడికి తరలించడం జరిగిందన్నారు. ఈ విషయంలో ప్రభంజన్ కోర్టును ఆశ్రయించి తన డబ్బు విడుదల ఆర్డర్‌ను పొందడం జరిగిందన్నారు. నిందితుడు ఎస్ఐ సుగుణాకర్ ఈనెల 5వ తేదిన ప్రభంజన్‌ను పిలిచి అతని చేతిలో లక్షా 50 వేలు ఇచ్చి ఫొటోలు తీసుకొని మళ్లీ డబ్బులు గుంజుకోవడంతోపాటు డబ్బులు ముట్టి నట్లు రైటర్ వద్ద సంతకం పెట్టాలని అనడంతో ఫిర్యాది ప్రభంజన్ పెట్టక పోవడంతో తరువాత రావాలని పంపించడాన్ని తెలిపారు. తిరిగి ఈనెల 8న ప్రభంజన్ పోలీస్‌స్టేషన్ వెళ్లగా డబ్బులు ఖర్చు అయ్యాయని 50 వేలు రూపాయలు మాత్రమే ఇస్తానని చెప్పడంతో ప్రభంజన్ ఎసిబి శాఖను ఆశ్ర యించాడు. దీంతో ఈ నెల 10న ప్రభంజన్‌కు ఆడియో రికార్డు చేయడం కొరకు పంపించడం జరిగిందన్నారు. అన్యాయంగా వ్యవహరించడం వల్ల ఎస్ఐని అరెస్టు చేసి కరీంనగర్ ఎస్‌పిసి, ఏసిబి కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపర్చడం జరిగిందని ఆయన తెలిపారు.

# టిటిడి ప్రతిష్టను దిగజార్చకండి

**గోశాల వ్యవహారంలో రాజకీయాలు తగవన్న నారాయణ**

**అమరావతి,ఏప్రిల్18(జై భీమ్ న్యూస్):**

తిరుపతిలో గోశాలలో ఆవుల మృతిపై వైసీపీ, కూటమి నేతల మధ్య రాజకీయ దుమారం రేగింది. ఈ వివాదంపై సిపిఐ కార్యదర్శి నారాయణ స్పందించారు. 'అందరికి చేతులెత్తి జోడిస్తున్నాను, గోశాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దు. హైడ్రామా సృష్టించి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దన్నారు. టీటీడీపై రాద్ధాంతం మానుకోండి. రాజకీయ రాద్ధాంతం జరిగితే ప్రతిష్ట దిగజారే అవకాశం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నా. న్యాయవ్యవస్థను ధ్వంసం చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోంది. ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులను గవర్నర్‌లుగా చేసి రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్‌దే పెత్తనంలా మారింది. గవర్నర్‌ల నిర్ణయాలపై పలు రాష్ట్రాల సీఎంలు కోర్టును ఆశ్రయించారు. గవర్నర్ల నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. సుప్రీంకోర్టు తీర్పును ఉపరాష్ట్రపతి ఆక్షేపించడం సరైన పద్ధతి కాదు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఫీజు రీయింబర్స్ ఆలస్యం ప్రభుత్వ క్రిమినల్ చర్యగా భావించాలి. లక్షల మంది విద్యార్థుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# టీసీఎస్, వియనై కీలక ఒప్పందం

టాటా గ్రూప్ సంస్థలైన టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక మైలురాయిలను సాధించాయి. టాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం ఖీ25లో ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి, విక్రయాలను దాటి దేశంలో అత్యంత వైవిధ్యమైన ట్యూబ్స్ తయారీ సంస్థగా నిలిచింది. ముంబై: టాటా గ్రూప్ సంస్థలైన టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక మైలురాయిలను సాధించాయి. టాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం ఖీ25 లో ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి, విక్రయాలను దాటి దేశంలో అత్యంత వైవిధ్యమైన ట్యూబ్స్ తయారీ సంస్థగా నిలిచింది. ఒక మిలియన్ టన్నుల మైలురాయిటాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం పెద్ద ఎత్తున నిర్మాణాలు, మెట్రోలు, విమానాశ్రయాలు, రైల్వేలతో సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నుండి గిడ్డంగుల వంటి పారిశ్రామిక కార్యకలాపాల వరకు విస్తృత అనువర్తనాలను కలిగి ఉంది. ఈ ఉత్పత్తులు వాహన, చమురు, గ్యాస్ రంగాలతో పాటు రూఫ్ షెడ్స్, గేట్ల వంటి రిటైల్ అవసరాలకు సేవలందిస్తాయి. ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ జనరేటివ్ ఏఐ కంపెనీలలో ఒకటిగా ఉన్న వియనై సిస్టమ్స్‌తో భాగస్వామ్యం ద్వారా, కస్టమర్లకు వియనై హిలా ప్లాట్‌ఫారమ్ ద్వారా డేటాతో సంభాషించే అవకాశాన్ని టీసీఎస్ కల్పిస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్ సహజ భాషా సంభాషణలను అధునాతన డేటా విశ్లేషణలతో కలపడం ద్వారా, ఫైనాన్స్, సరఫరా గొలుసు, విక్రయాల రంగాలలో నిర్ణయాధికారాలకు సాంకేతిక నైపుణ్యం అవసరం లేకుండానే తక్షణ సమాధానాలను అందిస్తుంది. టీసీఎస్ సీఈవో, ఎండీ, కృతివాసన్ మాట్లాడుతూ.. "డేటాను సహజంగా, సులభంగా అర్థమయ్యేలా మార్చడం ఈ ఒప్పందం ఉద్దేశం. వియనైతో మా భాగస్వామ్యం ఈ కలను సాకారం చేస్తుంది. సీఎక్స్‌ఓలు తమ డేటాతో, వేగవంతమైన సమాధానాలు పొందగలరు. జనరేటివ్ ఏఐ వినియోగం ద్వారా, సంక్లిష్టతను తగ్గించి, మానవ కేంద్రీకృత విధానంతో వృద్ధి సాధించగలం" అని అన్నారు.





## టారిఫోన్మాదంతో అమెరికాకూ ముప్పే..



ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని స్వయంగా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ జోరోమ్ పావెల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరి కాకు తీవ్ర ముప్పేనని అన్నారు. చికాగోలో జరిగిన ఓ కార్యక్రమంలో పావెల్ మాట్లాడుతూ.. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకోనుందని హెచ్చరించారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలపై భారీ స్థాయిలో సుంకాలతో ట్రంప్ ప్రపంచ వాణిజ్య యుద్ధానికి తెర లేపారు. దీనివల్ల యుఎస్‌లోని కంపెనీలు, పరిశ్రమలపైనా పెను ప్రభావం పడనుండటంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై స్వదేశంలోనూ పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఈ నేపథ్యంలో పావెల్ వ్యాఖ్యలకు మరింత విశేషం నెలకొంది.టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని పావెల్ పేర్కొన్నారు. టారిఫ్‌లను ఇలా పెంచుకుంటూ పోతే ప్రజలు కూడా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అటు ఆర్థిక మాంద్యం కూడా మొదలవుతుందని విశ్లేషించారు. స్టాక్ మార్కెట్లు కూడా తీవ్ర ఊగిసలాటకు లోనవుతా యన్నారు. ఉపాధి కల్పన, ద్రవ్యోల్బణ నియంత్రణ వంటి ఫెడ్ లక్ష్యాలకు ట్రంప్ సుంకాలు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలపై ఏప్రిల్ 2న ట్రంప్ అధిక సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. వివిధ దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత, అమెరికాలోనూ ఆందోళనలు చోటు చేసుకోవడంతో ట్రంప్ తన నిర్ణయాన్ని 90 రోజుల పాటు వాయిదా వేసుకున్నారు. చైనాపై మాత్రం భారీస్థాయిలో సుంకాలు పెంచుకుంటూ పోతున్నారు. రెండు అగ్రదేశాల మధ్య సుంకాల పోరు ప్రపంచ దేశాలను బెంబేలెత్తిస్తున్నాయి.

## త్వరలో కెనడాలో ఆర్థిక మాంద్యం..!




అమెరికా ప్రేరేపించిన వాణిజ్య యుద్ధం తమ దేశంలో తీవ్ర ప్రతికూలతలను చూపనుందని బ్యాంక్ ఆఫ్ కెనడా ఆందోళన వ్యక్తం చేసింది. అధిక టారిఫ్‌లతో నెలకొన్న తీవ్ర అనిశ్చితి కారణంగా ఈ ఏడాది ద్వితీయార్థంలో తమ దేశం ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ట్రంప్ వాణిజ్య విధానాలతో కెనడాతో పాటు ప్రపంచ వృద్ధి తాత్కాలికంగా బలహీనపడుతుందని పేర్కొంది. కెనడాలో ద్రవ్యోల్బణం పెరగనుందని ఆందోళన వ్యక్తం చేసింది. సుంకాలు దీర్ఘకాలిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీయడం ద్వారా కెనడా భారీ మాంద్యంలోకి ప్రవేశించనుందని పేర్కొంది. మార్చి త్రైమాసికంలో జిడిపి 1.8 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. ఇంతక్రితం 2 శాతం వృద్ధి అంచనాతో పోల్చితే తక్కువేనని తెలిపింది. మాంద్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచించింది.

## తగ్గేదేలే.. మళ్లీ పెరిగిన పసిడి ధరలు.. .



పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కుకు చేరువైంది.. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక ఉద్రిక్తతలతో బంగారం రేటు చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు, ఇంకా అంతర్జాతీయంగా నెలకొన్న పలు పరిణామాల నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 98వేలకు చేరుకుంది. తాజాగా బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. 18 ఏప్రిల్ 2025 శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.89,210, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.97,320 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఇంకా ప్రతిరోజూ ధరల్లో మార్పులు జరుగుతుంటాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,360, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల రేటు రూ.97,320 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.




## అంచనాలను అందుకోలేని ఇన్ఫోసిస్

ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ గురువారం ప్రకటించి న ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోలేకపోయాయి. మార్చి 31తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరపు నాలుగో త్రైమాసికంలో ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం రూ.7,033 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి నమోదైన రూ.7,969 కోట్ల లాభంతో పోలిస్తే 11.7 శాతం తగ్గింది. క్యూ4లో కంపెనీ ఆదాయం మాత్రం 7.9 శాతం పెరిగి రూ.40,925 కోట్లకు చేరింది. గత ఏడాది మూడో త్రైమాసికంతో పోలిస్తే లాభం 3.3 శాతం పెరగగా.. ఆదాయం 2 శాతం తగ్గింది. కాగా, సమీక్షా కాలానికి సంస్థ నిర్వహణ లాభాల మార్జిన్ వార్షిక ప్రాతిపదికన 0.9 శాతం పెరగగా.. త్రైమాసిక ప్రాతిపదికన 0.3 శాతం తగ్గింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి లాభం 1.8% వృద్ధితో రూ.26,713 కోట్లుగా, ఆదాయం 6.06 %ావతీ% పెరుగుదలతో రూ.1,62,990 కోటులగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయం (స్థిర కరెన్సీ ఆధారిత) 0-3 శాతం శ్రేణిలో వృద్ధి చెందవచ్చని ఇన్ఫోసిస్ అంచనా వేసింది. నిర్వహణ మార్జిన్ 20-22 శాతం నమోదుకావచ్చు ని కంపెనీ భావిస్తోంది. కాగా, గడిచిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆదాయ వృద్ధిని 4..5-5 శాతంగా అంచనా వేసింది. క్యూ4లో కంపెనీకి ఆర్థిక సేవల రంగం నుంచి ఆదాయం 12.6 శాతం పెరగగా.. తయారీ రంగం నుంచి రెవెన్యూ 14 శాతం వృద్ధి చెందింది. ప్రాంతాలవారీగా చూస్తే, భారత మార్కెట్ నుంచి రాబడి 43.7 శాతం పుంజుకోగా.. యూరప్ రెవెన్యూ 15 శాతం పెరిగింది. కంపెనీకి కీలక మార్కెట్ అయిన ఉత్తర అమెరికా నుంచి ఆదాయం 0.4 శాతం తగ్గింది. గడిచిన క్వార్టర్‌లో 260 కోట్ల డాలర్ల విలువైన బడా డీల్స్‌ను కుదుర్చుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. దాంతో 2024-25 మొత్తానికి బడా ఆర్డర్ల విలువ 1,160 కోట్ల డాలర్లకు చేరుకుందని, అందులో 56 శాతం కొత్తవేనని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నగదు ప్రవాహం 410 కోట్ల డాలర్లకు పెరిగింది. కంపెనీ చరిత్రలోనే ఇది అత్యధికమని ఇన్ఫీ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రుజ్కా తెలిపారు. కంపెనీల కొనుగోలు: తాజాగా రెండు కంపెనీలను చేజిక్కించుకున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఆస్ట్రేలియాకు చెందిన సైబర్ సెక్యూరిటీ సేవల సంస్థ 'ది మిస్సింగ్ లింక్'ను 9.8 కోట్ల ఆస్ట్రేలియన్ డాలర్లకు (సు మారు రూ.532 కోట్లు) కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. కాగా, అమెరికాలోని హ్యూస్టన్, టెక్సాస్ కేంద్రాలుగా కార్యకలాపాలు సాగిస్తున్న టెక్నాలజీ అండ్ బిజినెస్ కన్సల్టింగ్ కంపెనీ ఎంఆర్‌ఈ కన్సల్టింగ్‌ను సైతం 3.6 కోట్ల డాలర్లకు (దాదాపు రూ.307.4 కోట్లు) కొనుగోలు చేసేందుకు డీల్ కుదుర్చుకున్నట్లు ఇన్ఫీ వెల్లడించింది. ఈ జూన్ కల్లా పూర్తికానున్న ఈ రెండు డీల్స్.. పూర్తిగా నగదు రూపంలో జరగనున్నాయి. గత ఆర్థిక సంవత్సరానికిగాను వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.22 తుది డివిడెండ్ చెల్లించాలని ఇన్ఫోసిస్ బోర్డు ప్రతిపాదించింది. తుది డివిడెండ్‌తో కలిపి గత ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ చెల్లించే డివిడెండ్ 2023-24 చెల్లింపుల కంటే 13.2 శాతం అధికం. తుది డివిడెండ్ చెల్లింపుల ద్వారా కంపెనీ సహ-వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి 17 నెలల మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తికి రూ.3.3 కోట్లు లభించనున్నాయి.

## మంత్రి పొన్ముడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

చెన్నరు: శైవులు, వైష్ణవులు, మహిళలకు వ్యతిరేకంగా బహిరంగంగా అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు తమిళనాడు అటవీ శాఖ మంత్రి కె.పొన్ముడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మద్రాస్ హైకోర్టు గురువారం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ ఎన్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పొన్ముడిను మద్రాస్ హైకోర్టు నిర్దోషిగా విడుదల చేయడంపై జరుగుతున్న పునర్విచారణలో జడ్జి ఈ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పొన్ముడి ఇటీవల చేసిన ప్రసంగం వీడియాను జడ్జి ప్రస్తావించారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరైన సమావేశంలో కొన్ని మతాలకు వ్యతిరేకంగా మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ప్రభుత్వ తరుపున హాజరైన అడ్వకేట్ జనరల్ పిఎస్ రామన్‌కు జడ్జి ఈ విషయాన్ని తెలిపారు. మంత్రి ప్రసంగంపై తమకు కూడా ఫిర్యాదులు వచ్చాయని అడ్వకేట్ జనరల్ అంగీకరించారు. దీంతో మంత్రికి వ్యతిరేకంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, లేకపోతే పోలీసులు కోర్టు ధిక్కార చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని జడ్జి హచ్చరించారు. అయితే ఒకటి కంటే ఎక్కువ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దని తెలిపారు. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేశారు.

## నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు..



మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ జర్మనీ, జపాన్ కంటే పెద్దదిగా అవతరిస్తుందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు.. ఒక కార్యక్రమంలో ప్రసంగించిన సుబ్రహ్మణ్యం, భారతదేశం ప్రపంచానికి విద్యా కేంద్రంగా మారగలదని, మిగతావన్నీ పక్కన పెడితే దానికి ఉన్న ఏకైక అతిపెద్ద ప్రయోజనం దాని ప్రజాస్వామ్యమని అన్నారు. రాగల రోజుల్లో భారత్ హవా నడుస్తుందని వివరించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరింత పుంజుకుంటోంది.. ఇప్పటికే.. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా ఉన్న విషయం తెలిసిందే.. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, నిర్ణయాలతో మరింత వేగంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.. ఈ క్రమంలో నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ జర్మనీ, జపాన్ కంటే పెద్దదిగా మారుతుందని.. 2047 నాటికి రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించవచ్చని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన సుబ్రహ్మణ్యం.. భారతదేశం ప్రపంచానికి విద్యా కేంద్రంగా మారగలదని, మిగతావన్నీ పక్కన పెడితే దానికి ఉన్న ఏకైక అతిపెద్ద ప్రయోజనం దాని ప్రజాస్వామ్యమని అని వివరించారు. "ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి మనం నాల్గవ అతిపెద్దదిగా ఉంటాము. ఆ తర్వాత ఏడాది మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం" అని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. మధ్య-ఆదాయ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్కువ-ఆదాయ దేశాల సమస్యలకు చాలా తేడా ఉందని నీతి ఆయోగ్ సీఈఓ గుర్తించారు. "ఇది పేదలకు ఆహారం పెట్టడం లేదా దుస్తులు ధరించడం గురించి కాదని.. మీరు జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా ఎలా మారతారనే దాని గురించి" అంటూ వివరించారు. జనాభా తగ్గిపోయే పరిస్థితిని ప్రపంచం ఎప్పుడూ చూడలేదని సుబ్రహ్మణ్యం ఎత్తి చూపారు.

## ట్రంప్ టారిఫ్‌లతో పెరగనున్న ద్రవ్యోల్బణం

చికాగో: ట్రంప్ ప్రతీకార సుంకాలతో ద్రవ్యోల్బణం పెరగనుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ట్రంప్ పరిపాలనలో విధాన మార్పులు అమెరికా కేంద్ర బ్యాంకును ఊహించని ప్రమాదంలో పడేశాయని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య యుద్ధం దేశీయ పరిశ్రమలపై కూడా పడనుందని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లపై బుధవారం ఆయన చికాగోలో ప్రసంగించారు. ఇప్పటివరకు ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల పెంపుదల స్థాయి ఊహించిన దానికంటే అధికంగా ఉందని, ఈ సమస్య చుట్టూ కొనసాగుతున్న అనిశ్చితి శాశ్వత ఆర్థిక నష్టాన్ని కలిగించవచ్చని పావెల్ హెచ్చరించారు. ఉపాధిని ప్రోత్సహించడం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం ఫెడ్ బాధ్యత. కానీ ట్రంప్ సుంకాలు ఆ రెండింటి లక్ష్యాలను ప్రభావితం చేయనున్నాయని అన్నారు. తాజా సమాచారం ప్రకారం.. అమెరికా ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, కానీ మందగించే సూచనలు ఉన్నాయని అన్నారు. ట్రంప్ యంత్రాంగం నిర్ణయాలు చాలా ప్రాథమిక విధాన మార్పులు, వీటి గురించి ఏవిధంగా ఆలోచించాలో అర్థం కావట్లేదు. టారిఫ్‌లను పెంచుకుంటూ పోతే ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ప్రజలపై కూడా భారం పడనుందని, ఆర్థిక మందగమనం మొదలవుతుందని అన్నారు. అధిక అనిశ్చితి నెలకొనడంతో మార్కెట్లలో అస్థిరతను గుర్తించామని అన్నారు.



# బుమ్రా, జాక్స్ దెబ్బకు సన్‌రైజర్స్ చిత్తు

ఐపిఎల్ సీజన్-18లో ముంబయి ఇండియన్స్ బౌలర్లు రాణించారు. వాంఖడే స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై బుమ్రా, విల్ జాక్స్ అద్భుత బౌలింగ్ చేశారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే చేయగల్గింది. అభిషేక్ శర్మ (40బీ 28 బంతుల్లో 7 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (37బీ 28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మాత్రమే రాణించారు. ట్రావిస్ హెడ్ (28బీ 29 బంతుల్లో 3 ఫోర్లు) దూకుడుగా ఆడలేకపోయాడు. ఇషాన్ కిషన్ (2) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగాడు. నితీశ్ కుమార్ రెడ్డి (19) పరుగులు చేశాడు. చివర్లో అనికేత్ వర్మ (18లిబీ 8 బంతుల్లో 2 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. ముంబయి బౌలర్లలో విల్ జాక్స్ 2, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇన్నింగ్స్ తొలి బంతికే జీవదానం అందుకున్న ఓపెనర్ అభిషేక్ దూకుడుగా ఆడాడు. నిలకడగా బౌండరీలు బాదాడు. దీపక్ చాహర్ వేసిన ఐదో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు. ఈ క్రమంలో ఏడు ఓవర్లకు హైదరాబాద్ 53/0తో మెరుగైన స్థితిలో నిలిచింది. కానీ, హార్దిక్ పాండ్య బంతి అందుకున్నప్పటి నుంచి సన్‌రైజర్స్ పరుగుల వేగం నెమ్మదించింది. హార్దిక్.. ఇన్నింగ్స్



ఎనిమిదో ఓవర్‌లో అభిషేక్‌ను వెనక్కి పంపాడు. ఆ వెంటనే విల్ జాక్స్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ స్టంపౌటయ్యాడు. ట్రావిస్ హెడ్ క్రీజులో ఉన్నా బ్యాట్ ఝళిపించలేకపోయాడు. హెడ్‌ను జాక్స్ ఔట్ చేశాడు. నితీశ్ కూడా దూకుడుగా ఆడలేకపోయాడు. దీంతో 11-16 ఓవర్ల మధ్య 37 పరుగులే వచ్చాయి. 17వ ఓవర్‌లో నితీశ్‌ను బౌల్ట్ పెవిలియన్‌కు పంపాడు. దీపక్ చాహర్ వేసిన 18 ఓవర్‌లో క్లాసెన్ వరుసగా 6, 4, 4, 6 బాదేయడంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. దూకుడు మీదున్న క్లాసెన్‌ను బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేశాడు. హార్దిక్ వేసిన చివరి ఓవర్‌లో అనికేత్ రెండు సిక్స్‌లు, కమిన్స్ (8నాటౌట్) ఒక సిక్స్ బాదడంతో స్కోరు 160 దాటింది. ముంబయి బౌలర్లు విల్ జాక్స్‌కు రెండు, బుమ్రా, హార్దిక్, బౌల్ట్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.



## నీరజ్ చోప్రాకు స్వర్ణం

దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ పోటీల్లో భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకంతో సత్తా చాటాడు. బుధవారం రాత్రి జరిగిన ఫైనల్లో నీరజ్ 84.52మీ. దూరం బల్లెం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఆరుగురు త్రోయర్ల మధ్య జరిగిన ఫైనల్లో నీరజ్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా స్టార్ త్రోయర్ డౌ స్మిత్ 82.44మీ. రెండో స్థానానికి పరిమితమయ్యాడు. ఇక డంకన్ రాబర్ట్‌సన్ 71.22మీ. మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం చేజిక్కించుకున్నాడు. ఈ ఏడాది జరుగుతున్న తొలి అథ్లెటిక్స్ మీట్‌లోనే నీరజ్ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. వ్యక్తిగత బెస్ట్ 89.94మీ. మార్క్‌ను మాత్రం చేరుకోలేకపోయాడు. స్మిత్ 83.29మీ. త్రోయర్‌తో నీరజ్‌కు దగ్గరగా వచ్చినా.. అది ఫౌల్ కావడంతో నీరజ్‌కు పతకం ఖాయమైంది. మే 16నుంచి దోహా వేదికగా జరిగే డైమండ్ లీగ్‌లో నీరజ్‌కు కఠినమైన ప్రత్యర్థులు ఎదురుకానున్నారు. అందులో పాకిస్తాన్‌కు చెందిన అర్షాద్ నదీమ్(92.97మీ.) బరిలోకి దిగే ఛాన్స్ ఉంది.

## ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్‌కు భారీ జరిమాన

ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రెండు జట్లు 188 పరుగులు చేయడంతో.. మ్యాచ్ డ్రా అయింది. దీంతో సూపర్ ఓవర్ నిర్వహించారు. ఈ సూపర్ ఓవర్‌లో అద్భుతంగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఘన విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌కు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. అతనిపై ఐపీఎల్ కౌన్సిల్ 25 శాతం జరిమానా విధించింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావాళిని ఉల్లంఘించినందుకు గాను... మునాఫ్ పటేల్ కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించినట్లు ఈ మేరకు ఐపీఎల్ కౌన్సిల్ అధికారిక ప్రకటన చేసింది. డ్రింక్స్ బ్రేక్‌లో తమ ఆటగాళ్లకు మెసేజ్ ఇచ్చేందుకు ఢిల్లీ రిజర్వ్ ఆటగాడిని మైదానంలోకి వెళ్లమని మునాఫ్ పటేల్ చెప్పాడు. అయితే అతడిని బౌండరీ లైన్ వద్ద ఉన్న ఫోర్త్ అంపైర్ అడ్డుకున్నాడు. ఈ క్రమంలోనే అక్కడి అంపైర్‌తో మునాఫ్ వాగ్వాదానికి దిగాడు. ఈ కారణం వల్లే బీసీసీఐ జరిమానా విధించినట్లు తెలుస్తోంది.



# నేనైతే 20 ఏండ్ల నిషేధం పడేది!

### డోపింగ్‌లో వివక్షపై సెరెనా విలియమ్స్

ప్రపంచ టెన్నిస్‌లో పురుషులతో పోల్చితే మహిళలకు డోపింగ్ శిక్షల్లోనూ వివక్ష కొనసాగుతుందని టెన్నిస్ దిగ్గజం, అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వ్యాఖ్యానించారు. పురుషుల సింగిల్స్ వరల్డ్ నం.1 జానిక్ సినర్ ఇటీవల డోపింగ్‌లో పట్టుబడగా.. వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (వాడా) కేవలం 3 నెలల నిషేధంతో రాజీపడింది. కండరాల ఎదుగుదలకు తోడ్పడే 'క్లోస్టోబాల్' ఉత్ప్రేరకం అవశేషాలు సినర్ శాంపిల్‌లో బయటపడ్డాయి. వాడా నిషేధంతో సినర్ అప్పీల్‌కు వెళ్లగా.. తర్వాత జరిగిన ఒప్పందంలో భాగంగా మూడు నెలల నిషేధాన్ని అంగీకరించాడు. డోపింగ్ అంశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటకీ వరల్డ్ నం.1 సినర్‌కు ప్రత్యేక మినహాయింపులు ఇవ్వటంపై సెరెనా విలియమ్స్ విమర్శలు గుప్పించింది. మసాజ్ థెరపిస్ట్ చికిత్స సమయంలో చేతి వేలికి గాయం కాగా.. అప్పుడు వాడిన ఔషధం కారణంగానే తన శాంపిల్‌లో క్లోస్టోబాల్ అవశేషాలు కనిపించాయని సినర్ వాదించిన సంగతి తెలిసిందే. 'నాకు సినర్ అంటే ఇష్టం. టెన్నిస్ అంటే ఇష్టం. ఈ స్పోర్ట్‌లో అతడు గొప్ప ఆటగాడు. నేను ఎవరినీ కిందకు దించాలని అనుకోవటం లేదు. మెన్స్ టెన్నిస్‌కు సినర్ అవసరం ఎంతో ఉంది. కానీ అదే (డోపింగ్) నేను చేస్తే..కచ్చితంగా 20 ఏండ్ల నిషేధం పడేది. నిజాయితీగా చెబుతున్నా.. నా గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ వెనక్కి తీసుకునే వారు' అని సెరెనా విలియమ్స్ టైమ్స్ మ్యాగజిన్‌తో తెలిపింది. మహిళల టెన్నిస్‌లో మాజీ వరల్డ్ నం.1 ఇగా స్వైటెక్, సిమోన హలెప్‌లు సైతం డోపింగ్‌లో పట్టుబడి నిషేధం ఎదుర్కొన్నా.. అప్పీల్‌తో వ్యవధి కాలం గరిష్టంగా కుదించుకున్నారు. సినర్ వివాదంతో స్వైటెక్, హలెప్ అంశం సైతం విమర్శకులు చర్చకు తీసుకొస్తున్నారు. 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన సెరెనా విలియమ్స్ చివరగా 2022 యుఎస్ ఓపెన్‌లో రాకెట్ పట్టుకుంది. ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఆటకు దూరం కావటం బాధగా ఉందని సెరెనా విలియమ్స్ వాపోయింది.



## నాయర్‌పై వేటు
## టెస్టుల్లో దారుణ వైఫల్యమే కారణం



స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 0-3తో టెస్టు సిరీస్ వైట్‌వాష్, ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3 ఓటమికి ఆలస్యమైనా భారత క్రికెట్‌లో తొలి వికెట్ పడింది. టీమ్ ఇండియా సహాయక కోచ్ అభిషేక్ నాయర్ కాంట్రాక్టును రద్దు చేస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్ణయం తీసుకుంది. భారత క్రికెట్ అసిస్టెంట్ కోచ్‌గా ఏడాది కూడా పూర్తి చేసుకోని అభిషేక్ నాయర్ పనితీరుపై బోర్డు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో చీఫ్ కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, బోర్డు కార్యదర్శి దేవాజిత్ సైకియ సహా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పాల్గొన్నారు. ప్రత్యేకించి టెస్టు ఫార్మాట్‌లో టీమ్ ఇండియా ప్రదర్శనపై సుదీర్ఘ రివ్యూ చేసినట్టు తెలిసింది. ఆనాటి రివ్యూ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారమే అభిషేక్ నాయర్‌ను తాజాగా తప్పించినట్టు తెలుస్తోంది. 2024 ఐపీఎల్‌లో కోల్‌కత నైట్‌రైడర్స్‌కు గంభీర్‌తో కలిసి సహాయక కోచ్‌గా పని చేసిన అభిషేక్ నాయర్.. గౌతీ భారత జట్టు చీఫ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టగానే జాతీయ జట్టులోకి వచ్చాడు. గంభీర్‌కు మూడేండ్ల కాంట్రాక్టు (2027 వరల్డ్‌కప్) ఇచ్చిన బీసీసీఐ.. సహాయక సిబ్బందికి ఎటువంటి కాల వ్యవధి లేకుండానే కాంట్రాక్టులు కుదుర్చుకుంది. ఐపీఎల్ మినహా దేశవాళీలోనూ కోచింగ్ అనుభవం అభిషేక్ నాయర్‌కు లేదు. రోహిత్ శర్మ, దినేశ్ కార్తీక్, శ్రేయస్ అయ్యర్, వెంకటేశ్ అయ్యర్, రఘువంశీ వంటి క్రికెటర్లకు నాయర్ వ్యక్తిగత కోచ్‌గా పని చేశారు. స్వదేశంలో ఇంగ్లాండ్‌తో వైట్‌బాల్ సిరీస్‌కు సితాన్షు కోటక్‌ను బ్యాటింగ్ కోచ్‌గా బీసీసీఐ ఎంపిక చేసినప్పుడే.. నాయర్ కాంట్రాక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే, కోటక్, నాయర్‌లతో పాటు మరో సహాయక కోచ్ రియాన్, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్‌లు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు పని చేశారు.

## అభి జేబులు చెక్ చేసిన సూర్య భాయ్!



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య గురువారం వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ జేబులను ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ తనిఖీ చేయడం చర్చనీయాంశమైంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సెంచరీ బాదిన అభిషేక్ శర్మ.. అనంతరం జేబులోంచి ఓ నోట్ తీసి సంబరాలు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ నోట్‌లో ఈ శతకం ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ అంకితమని అభిషేక్ శర్మ రాసుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతీ మ్యాచ్‌కు అభిషేక్ శర్మ.. ఈ నోట్‌ను జేబులో పెట్టుకొని బరిలోకి దిగాడని మ్యాచ్ అనంతరం ట్రావిస్ హెడ్ తెలిపాడు. ఎట్టకేలకు పంజాబ్‌పై సెంచరీ సాధించి.. తనదైన నోట్ సెలెబ్రేషన్స్ చేసుకున్నాడని చెప్పాడు. ఈ సెలెబ్రేషన్స్ నేపథ్యంలోనే అభిషేక్ శర్మ.. నిన్నటి మ్యాచ్‌లోనూ అలాంటి నోట్ ఏమైనా రాసుకొచ్చాడా? అని సూర్యకుమార్ యాదవ్ చెక్ చేయడం నవ్వులు పూయించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.అయితే ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ(28 బంతుల్లో 7 ఫోర్లతో 40) నిరాశపర్చాడు. దాంతో ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 162 పరుగులు మాత్రమే చేసింది. అభిషేక్ శర్మ, హెన్రీచ్ క్లాసెన్(28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 37) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో విల్ జాక్స్(2/14) రెండు వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ముంబై ఇండియన్స్ 18.1 ఓవర్లలోనే 6 వికెట్లకు 166 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. విల్ జాక్స్(26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36), ర్యాన్ రికెల్టన్(23 బంతుల్లో 5 ఫోర్లతో 31) టాప్ స్కోరర్లుగా నిలిచారు. సన్‌రైజర్స్ బౌలర్లలో ప్యాట్ కమిన్స్(3/26) మూడు వికెట్లు తీయగా.. ఇషాన్ మలింగా(2/36) రెండు వికెట్లు పడగొట్టాడు. హర్షల్ పటేల్‌కు ఓ వికెట్ దక్కింది.

## 'ఇడి సమన్లు రాజకీయ ప్రతీకార చర్య'

న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లు రాజకీయ ప్రతీకార చర్యగా వ్యాపారవేత్త, ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు అణచివేసేందుకు మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విచారణకు హాజరయ్యారు. ఆయన వెంట భార్య ప్రియాంకగాంధీ కూడా ఉన్నారు. వరుసగా మూడవ రోజు విచారణ కోసం ఇడి కార్యాలయానికి చేరుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. బిజెపియేతర పార్టీల నేతలు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇడి నిష్పాక్షికత ఏముందని ప్రశ్నించారు. అన్యాయంపై తన పోరాటం కొనసాగుతుందని అన్నారు. గురుగ్రామ్ భూమి కేసులో రాబర్ట్‌వాద్రాకు ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. విచారణ కొనసాగుతోందని, తాను 2019లో సమాధానం ఇచ్చిన ప్రశ్నలనే తిరిగి అడిగారని అన్నారు. ఈ కేసులో బిజెపికి చెందిన మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు రెండుసార్లు క్లీన్‌చిట్ ఇచ్చారని గుర్తు చేశారు. మళ్లీ సమన్లతో వేధిస్తున్నారని అన్నారు.

# కల్యాణ్ రామ్ మీదే బాక్సాఫీస్ భారం



కొన్ని వారాలుగా డ్రైగా ఉంటున్న టాలీవుడ్ బాక్సాఫీస్ కు ప్రాణం పొసే బాధ్యత కళ్యాణ్ రామ్ మీద పడింది. ఈ రోజు విడుదలవుతున్న అర్జున్ సన్నాఫ్ వైజయంతి మీద బయ్యర్ వర్గాలు చాలా నమ్మకం పెట్టుకున్నాయి. ఫిబ్రవరి నుంచి చూసుకుంటే తండేల్, కోర్ట్, మ్యాడ్ స్క్వేర్ మినహాయించి ఎగ్జిబిటర్లకు పెట్టుబడులు వెనక్కు ఇచ్చిన సినిమాలు పెద్దగా లేవు. ఖచ్చితంగా హిట్టు కొడతాయని నమ్మకం పెట్టుకున్న రాబిన్ హుడ్, జాక్ లాంటివి తీవ్రంగా నిరాశపర్చడం చాలా నష్టాలు తీసుకొచ్చింది. నిన్న రిలీజైన ఓదెల 2కి సైతం మిశ్రమ స్పందనే కనిపిస్తోంది. వీకెండ్ అయ్యాక ఏ స్టేటస్ వైపు వెళ్తుందనేది తేలుతుంది. పరిస్థితి ఇలా ఉండటం వల్లే థియేటర్లలో సీట్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వేసవి సీజన్ లో ఇలా దారుణమైన ఆక్యుపెన్సీలు నమోదు కావడం ఇండస్ట్రీకి ఎంత మాత్రం మంచిది కాదు. ఒకపక్క పిల్లలు సెలవుల్లో ఉంటే వాళ్లకు ఒక మంచి ఆప్షన్ లేకపోవడం విచారకరం. అందకే ప్రాపర్ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా వస్తున్న అర్జున్ సన్నాఫ్ వైజయంతి గురించి అందరూ ఎదురు చూస్తున్నారు. అన్నీ సవ్యంగా జరిగి ఉంటే ఈ రోజు అనుష్క ఘాటీ చూడాల్సింది. కానీ పలు కారణాల వల్ల డేట్ మిస్ చేసుకుంది. డెవిల్ ఫ్లాప్ అయ్యాక కళ్యాణ్ రామ్ ఏకంగా ఏడాదిన్నర దాకా గ్యాప్ తీసుకుని ఈ ప్రాజెక్టు కోసమే అంకితమైపోయాడు. ప్రమోషన్లు చూశాక ఆడియన్స్ లో ఆసక్తి పెరిగింది. జూనియర్ ఎన్టీఆర్ అతిథిగా ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ కట్, విజయశాంతిని హైలైట్ చేస్తూ మదర్ సెంటిమెంట్ ని ఫ్యామిలీ వర్గాలకు టార్గెట్ చేసిన విధానం ఇవన్నీ ఓపెనింగ్స్ తెచ్చేలానే ఉన్నాయి.

## ఛావాకు పోటీ ఇస్తున్న కోర్ట్





కొత్త సినిమాలకు ఇప్పుడు థియేటర్లనే కాదు ఓటిటి వ్యూస్ లోనూ పోలికలు వస్తున్నాయి. కాకపోతే కొన్నిసార్లు ఈ ఫలితాలు ఊహించని విధంగా అనూహ్యంగా ఉంటాయి. ఇటీవలే ఏప్రిల్ 14న ఛావా, కోర్ట్ రెండూ ఒకేరోజు ఒకే నెట్ ఫ్లిక్స్ ప్లాట్ ఫార్మ్ మీద స్ట్రీమింగ్ కి వచ్చాయి. బడ్జెట్, క్యాస్టింగ్, కంటెంట్ పరంగా రెండింటి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. అయితే మొదటి వీకెండ్ లో ప్యాన్ ఇండియా బ్లాక్ బస్టర్ ఛావా 5.9 మిలియన్ల వ్యూస్ తెచ్చుకోగా కోర్ట్ దానికి ధీటుగా 5.4 మిలియన్ల వ్యూస్ తో గట్టి పోటీ ఇస్తోంది. రాబోయే రోజుల్లో ఈ నెంబర్లలో అనూహ్య మార్పులు జరిగి నిర్మాత నాని సినిమానే నెంబర్ వన్ స్థానానికి దూసుకుపోయినా ఆశ్చర్యం లేదు.రెండు సినిమాలు మల్టీ లాంగ్వేజెస్ ఉన్నాయి. కాకపోతే ఛావాకు థియేట్రికల్ గా అంత భారీ స్పందన వచ్చినప్పుడు ఓటిటిలో అంతకు మించి వస్తుందని ఫ్యాన్స్ ఆశించడం సహజం. కానీ దానికి భిన్నంగా తక్కువ అంకెలు నమోదు కావడం బాలీవుడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. దీనికి కారణాలు లేకపోలేదు. ఛావా 50 రోజుల తర్వాత డిజిటల్ బాట పట్టేసింది. అప్పటి దాకా ఓపిక పట్టలేని చాలా మంది లీకైన హెచ్డి ప్రింట్ లో పని కానిచ్చేశారు. కానీ కోర్ట్ అలా కాదు. కేవలం 28 రోజుల విండోతో ఓటిటికి వచ్చింది. సహజంగానే థియేటర్ కు వెళ్లని వాళ్ళు అధిక సంఖ్యలో ఉండటంతో దీనికి ప్రాధాన్యం ఇస్తున్న వైనం కనిపిస్తోంది. ఈ కారణంగానే ఓటిటి నిర్మాతల మీద తక్కువ గ్యాప్ కోసం ఒత్తిడి తెస్తాయి. కావాలనే అధిక మొత్తాలను ఆఫర్ చేస్తాయి. ఇక కోర్ట్ విషయానికి వస్తే స్ట్రీమింగ్ తర్వాత వస్తున్న రెస్పాన్స్ పాజిటివ్ గా ఉంది. నిర్మాతగా నాని బ్రాండ్ మరింత పెరిగేందుకు ఇది దోహద పడుతోంది.

## దృశ్యం 3 చుట్టూ ఏంటీ గందరగోళం



ఫ్యామిలీ థ్రిల్లర్ అనే కొత్త జానర్ సృష్టించి బ్లాక్ బస్టర్స్ సాధించిన దృశ్యం నుంచి ఇప్పటిదాకా రెండు భాగాలొచ్చాయి. మలయాళంలో మోహన్ లాల్, తెలుగులో వెంకటేష్, హిందీలో అజయ్ దేవగన్, కన్నడలో రవిచంద్రన్ చేసుకుని మంచి విజయాలు సాధించారు. అయితే మూడో భాగం స్క్రిప్ట్ సిద్ధమవుతుందనే వార్తల నేపథ్యంలో కొత్త గందరగోళం నెలకొంది. దృశ్యం 3 ఒరిజినల్ మోహన్ లాల్ వెర్షన్ ని ప్యాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్న ఉన్నారు నిర్మాత ఆంటోనీ పెరువంబూర్. దర్శకుడు జీతూ జోసెఫ్ కథని సిద్ధం చేశారని, ఫైనల్ వెర్షన్ ని త్వరలోనే లాక్ చేసి ది కంక్లూజన్ పేరుతో ముగింపు ఇస్తారట.ఒకవేళ మోహన్ లాల్ వెర్షన్ అన్ని భాషల్లో చేసే పనైతే వెంకీ, అజయ్ లకు ఒక మంచి ఛాన్స్ మిస్ అవుతుంది. కానీ ప్రేక్షకులకు కనెక్ట్ కాకపోయే ప్రమాదం కూడా ఉంది. ఎందుకంటే దృశ్యం అనగానే వెంకటేష్ తప్ప వేరే ఆప్షన్ అంటే మన ప్రేక్షకులు అంగీకరించకపోవచ్చు. అంతగా రాంబాబు బ్రాండ్ ముద్రించుకుపోయింది. అలాంటప్పుడు కొత్తగా మోహన్ లాల్ వచ్చి దృశ్యం 3లో కనిపిస్తే బిజినెస్ పరంగా రిస్క్ అవుతుంది. ట్విస్ట్ ఏంటంటే ఆల్రెడీ అజయ్ దేవగన్ మూడో భాగం కోసం వేరే కథను సిద్ధం చేయిస్తున్నాడట. దర్శకత్వం ఎవరనేది ప్రస్తుతానికి తేల్చలేదని బాలీవుడ్ టాక్. వీళ్లిద్దరి సంగతి ఎలా ఉన్న వెంకటేష్ మాత్రం దృశ్యం 3 ప్రతిపాదన వస్తే చేద్దాం లేదంటే లైట్ తీసుకుందామనే ధోరణిలో ఉన్నట్టు తెలిసింది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత ఆచితూచి అడుగులు వేస్తున్న వెంకీ దగ్గరకి థర్డ్ పార్ట్ కు సంబంధించిన ప్రతిపాదన రాలేదని తెలిసింది.

## మిరాయ్ ముందుచూపు ఎంత పనికొచ్చిందో



చిరంజీవి లాంటి మెగాస్టార్ ఉన్నా విశ్వంభరకు ఆశించినంత బజ్ రావడం లేదు. టీజర్ కు నెగటివ్ రెస్పాన్స్ వస్తే మొదటి పాటకు ఆశించిన స్పందన కనిపించలేదు. ఇప్పటికే రిలీజ్ డేట్ వాయిదా పడుతూ ఫైనల్ గా ఎప్పుడు వస్తుందనేది అధికారికంగా ప్రకటించలేదు. ప్రభాస్ లాంటి ప్యాన్ ఇండియా స్టార్ నటించిన రాజా సాబ్ అప్డేట్స్ ఎంత ఎదురు చూస్తే అంత ఆలస్యమవుతున్నాయి. విడుదల తేదీ విషయంలో విశ్వంభర సమస్యే దీనికీ ఉంది. అయితే వీటికి సాధ్యం కానీ ప్లానింగ్ తేజ సజ్జ లాంటి అప్ కమింగ్ హీరో మూవీకి జరుగుతోందంటే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. సైలెంట్ కిల్లర్ లాగా మిరాయ్ పనులు జరిగిపోతున్నాయని ఇన్ సైడ్ టాక్. రాజా సాబ్ నిర్మాతలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీనే దీన్ని నిర్మిస్తున్నప్పటికీ ప్రొడక్షన్ పరంగా మిరాయ్ వేగంగా ఉందని సమాచారం. ఆగష్టు 1 విడుదల తేదీని ఎప్పుడో ప్రకటించారు. దానికి అనుగుణంగానే షూటింగ్ పూర్తయిన భాగానికి పోస్ట్ ప్రొడక్షన్ జరిగిపోతోంది. షెడ్యూల్స్ అనుకున్న ప్రకారం వాయిదాలు కూడా అయిపోతున్నాయి. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఎక్కడా ఎలాంటి జాప్యం రాకుండా ప్లానింగ్ చేసుకున్న వైనం మంచి ఫలితం ఇస్తోందని అంటున్నారు. టీజర్ లో విఎఫెక్స్ చాలా బాగా వచ్చిందని లీక్స్ చెబుతున్న మాట. అయితే ఆగస్ట్ రెండో వారంలోనే జూనియర్ ఎన్టీఆర్ వార్ 2, రజనీకాంత్ కూలి, ఉపేంద్ర 45 రిలీజవుతున్న నేపథ్యంలో మిరాయ్ ఆగస్ట్ 1కి వస్తుందా అనే అనుమానాలు డిస్ట్రిబ్యూషన్ వర్గాల్లో లేకపోలేదు. అయితే ఏదో ఒకటి ఖచ్చితంగా వెనుకడుగు వేసే సూచనలున్నాయి కాబట్టి ఆ ధీమాతోనే మిరాయ్ తన డేట్ కే కట్టుబడి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## సమంత సిటాడెల్ శుభం పలికేసింది



2023 ఖుషి తర్వాత సమంతా దర్శనం మళ్ళీ జరగలేదు. అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నప్పటికీ సిల్వర్ స్క్రీన్ ఎంట్రీకి కొంత సమయం తీసుకుని నిర్మాతగా బిజీ అయిపోతోంది. చిన్న సినిమాలను ప్రొడ్యూస్ చేస్తూనే తను ప్రధాన పాత్ర పోషిస్తున్న మా ఇంటి బంగారంని వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ఇదిలా ఉండగా గత ఏడాది భారీ అంచనాల మధ్య విడుదలైన వెబ్ సిరీస్ సిటాడెల్ హనీ బన్నీ ఆశించిన ఫలితం అందుకోలేకపోవడం చూశాం. అమెజాన్ ప్రైమ్ భారీ బడ్జెట్ తో ఫ్యామిలీ మ్యాన్ సృష్టికర్తలు రాజ్ అండ్ డికెలకు దర్శకత్వం అప్పజెప్పినప్పటికీ లాభం లేకపోయింది. ఫ్లాప్ గా నిలిచింది.దీంతో సీజన్ 2 ని వద్దనుకుని ఆ మేరకు ప్రైమ్ నిర్ణయం తీసుకున్నట్టుగా ముంబై రిపోర్ట్. తడిసి మోపెడవుతున్న వ్యయంతో పాటు రిటర్న్లు తక్కువగా ఉండటం వల్ల ఆపేయడమే మంచిదని డిసైడ్ అయ్యారట. అధికారిక ప్రకటన వస్తుందో రాదో కానీ మొత్తానికి ఆగడం మాత్రం పక్కానే. సిటాడెల్ కోసం సామ్ చాలా కష్టపడింది. స్టంట్స్, యాక్షన్ ఎపిసోడ్స్ చేసింది. దేశ విదేశాలు తిరిగింది. ప్రమోషన్లు చేసింది. ఇన్ని చేసినా రిజల్ట్ ఫ్లాప్ అయ్యింది. ఆమెకు జోడిగా చేసిన హీరో వరుణ్ ధావన్ కు సైతం ఈ రిజల్ట్ రుచించలేదు. ప్రియాంకా చోప్రా నటించిన ఇంగ్లీష్ వెర్షన్ సైతం సీక్వెల్ కి నోచుకోకపోవచ్చని ముంబై వర్గాల కథనం. ఏది ఏమైనా కరోనా టైంలో లాగా వెబ్ సిరీస్ లకు ఇప్పుడు ఆదరణ దక్కడం లేదు. మంచి కంటెంట్లు సైతం యావరేజ్ గా నిలుస్తున్నాయి. అలాంటిది సిటాడెల్ జనాలకు నచ్చకపోవడంలో ఆశ్చర్యం లేదు.

## రాజా సాబ్ ఇవ్వాల్సింది టీజరొకటే కాదు

అదిగో పులి ఇదిగో తోక తరహాలో సాగుతున్న ది రాజా సాబ్ నుంచి అప్డేట్స్ వచ్చి వారాలు నెలలు గడిచిపోతున్న నేపథ్యంలో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అయితే టీజర్ రెడీ అవుతోందనే ఇండస్ట్రీ టాక్ వాళ్లలో ఆశలు చిగురించేలా చేస్తున్నప్పటికీ అదొక్కటే సరిపోదనేది ఫ్యాన్స్ అభిప్రాయం. అసలైన రిలీజ్ డేట్ సంగతి తేల్చమని డిమాండ్ చేస్తున్నారు. 2025లో ఖచ్చితంగా వస్తుందనుకుంటే ఏ తేదీకో చెప్పాలని కోరుతున్నారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే టీజర్ కు డబ్బింగ్ చెప్పించేసి ఆ తర్వాత మిగిలిన విషయాల గురించి మాట్లాడబోతున్నారు.అనుకున్నంత ఈజీగా రాజా సాబ్ రిలీజ్ డేట్ తేలదు. ఎందుకంటే బ్యాలన్స్ పాటల షూటింగ్ ఎప్పటిలోగా పూర్తి చేయాలి, పెండింగ్ ఉన్న టాకీ పార్ట్ కి ఎంత సమయం అవసరమవుతుందనే దాని మీద దర్శకుడు మారుతీ కసరత్తు అయితే చేశారు కానీ ప్రభాస్ కాల్ షీట్లు వరసగా దొరకడమే పెద్ద ఛాలెంజ్. సమాంతరంగా జరుగుతున్న ఫౌజీని ఆలస్యం చేసే ఉద్దేశంలో డార్లింగ్ లేదు. అయితే రాజా సాబ్ జాప్యం వెనుక వివిధ మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాలు ఫ్యాన్స్ ని టెన్షన్ పెడుతున్నాయి. వాటిని టీజర్ కొంతవరకు అడ్డుకోగలదు కానీ పూర్తి స్థాయిలో కాదు. ఆ తర్వాత కథ మళ్ళీ మొదటికే వస్తుంది. ఇవన్నీ విశ్లేషించుకుంటే ది రాజా సాబ్ దసరాకు రావడం అసాధ్యమే. ఎలాగూ కాంతార 2, అఖండ 2, సంబరాల ఏటి గట్టు, ఇడ్లీ కడాయ్ ఉన్నాయి కాబట్టి ఆ సీజన్ ని వదిలేయాల్సిందే. దీపావళి మన టాలీవుడ్ కు వసూళ్ల పరంగా బెస్ట్ సీజన్ కాదు. తర్వాత మిగిలిన ఆప్షన్ డిసెంబర్. సినిమా బాగుంటే సలార్ తరహాలో వర్కౌట్ చేసుకోవచ్చు.



# డ్రీమ్ ప్రాజెక్టుపై దర్శకుడి క్లారిటీ

‘గ్రహణం’ లాంటి అవార్డ్ విన్నింగ్ మూవీతో దర్శకుడిగా పరిచయం అయిన ఇంద్రగంటి మోహనకృష్ణ.. తనకంటూ ఒక అభిమాన వర్గాన్ని సంపాదించుకున్నారు. గొప్ప అభిరుచి ఉన్న దర్శకుడిగా ఆయనకు పేరుంది. కాకపోతే కెరీర్లో చాలా వరకు ఇంద్రగంటి చిన్న సినిమాలే చేశారు. ‘వి’ చిత్రంతో ఆయన రేంజ్ పెరుగుతుందని అనిపించింది. కానీ ఆ సినిమా నిరాశపరచడంతో మళ్లీ ముందులాగే చిన్న సినిమాలు చేసుకుంటూ పోతున్నారు. వచ్చే వారం ఆయన కొత్త చిత్రం ‘సారంగపాణి జాతకం’ రాబోతోంది. దీని తర్వాతి ప్రాజెక్టు ఇంకా ఖరారు కాలేదు. ఐతే ‘జటాయు’ పేరుతో ఇంద్రగంటి ఓ భారీ చిత్రం చేయాలని చాన్నాళ్లుగా అనుకుంటున్నారు. ప్రభాస్ హీరోగా ఈ సినిమా రూపొందుతుందనే వార్తలు వచ్చాయి. దిల్ రాజు ప్రొడక్షన్లో ఈ సినిమా చేయడానికి గతంలో ప్రయత్నాలు చేశారు ఇంద్రగంటి. తాజాగా ‘జటాయు’ గురించి ఆయన క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ హీరోగా ఈ సినిమా చేయబోతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం అని స్పష్టం చేశారు. ‘జటాయు’ తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని.. ఆ సినిమాను భారీ స్థాయిలో తీయాలనే ఆలోచన ఉందని.. త్వరలోనే దాని గురించి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు ఇంద్రగంటి. ఇక ఇటీవల ఓ డ్యాన్స్ షోలో ‘మాయా బజార్’లోని ‘అహనా పెళ్ళంట’ పాటకు పిచ్చి పిచ్చిగా డ్యాన్స్ చేసిన అమ్మాయిని ఇంద్రగంటి అభినందించడం వివాదాస్పదమైంది.

